THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

(Part II—Proceedings other than Questions and Answers)

OFFICIAL REPORT

Eleventh Day of the Fifth Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 12th April, 1957

The House met at Three of the Clock

[*Mr. Speaker in the Chair*]

Questions and Answers

(See Part I)

Panel of Chairmen

Mr. Speaker : Under Rule 9 of the Andhra Pradesh Legislative Assembly Rules, I nominate the following members as Panel of Chairmen :

1. Sri P. Venkata Narasimha Rao.
2. Sri Gadiraju Jagannadha Raju.
3. Sri S. Ranganatha Mudaliar.
4. Srimati Arutla Kamala Devi.

శ్రీ ఎస్. పి. చంగల్‌రాయ నాయుడు (వివంజరి) :—On a point of information డిప్యూటీ స్పీకరు ఎన్నిక 16 వ తేదీన జరుగుతుందని చెబుతున్నారు. 105 మంది క్రొత్త సభ్యులు ఎన్నుకోబడ్డారు. క్రొత్తగా కాంగ్రెస్ పార్టీనాయకుడు ఎన్నిక అయ్యారు. వారే శాసన

సభానాయకుడు ఔతారు. కనుక మరల స్పీకరు ఎన్నిక కూడా జరిగితే సాంప్రదాయముగా ఉంటుంది. మీరే ఎన్నిక కావచ్చు. కనుక స్పీకరు ఎన్నిక కూడా జరిగితే బాగుంటుందేమో సెలవిస్తారా?

మిస్టర్ స్పీకరు:—పర్సనల్‌గా నాకేమీ ఆక్షేపణ లేదు. కాని అదంతా constitutional lawyers చూసుకోవలసి వుంటుంది.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల): మమ్ములను ఎప్పుడు శాసన సభకు పిలిచినా ఎన్ని రోజులు ఇక్కడ ఉండవలసి వస్తుందో తెలియ జేయకుండా చీకట్లో పెడుతున్నారు. అందువల్ల మా ఇతర కార్యక్రమములకు భంగము కలుగు తున్నది. కనుక ఇప్పటికైనా ఎన్ని రోజులు, మేమిక్కడ ఉండవలసి వస్తుందో చెబుతారా?

మిస్టర్ స్పీకర్:—సభానాయకులు మనకు సెలవిస్తారు. ఆలోచించి చెబుతాము.

శ్రీ పి. నరసింహాప్పారావు (పాలకొండ):—కర్నూలునుంచి ఇక్కడకు వచ్చారు. సెక్రెటరీలు, మంత్రులు, బంగళాలలో ఉన్నారు. మెంబర్లు ఏమౌతున్నారో, ఎక్కడ ఉన్నారో, ఏ పరిస్థితిలో ఉన్నారో, అధ్యక్షునికి జ్ఞప్తిలేదు. మంత్రులకు జ్ఞప్తిలేదు. దాని విషయములో సెక్రెటరీలకు అప్లికేషనులు పెట్టుకోమన్నారు. పెట్టుకుంటే ఇళ్ళు వున్నాయో, లేవో తెలియదు. వాటికి జవాబులేదు. ఏరోజుకారోజు allotment ను మార్చటానికి సెక్రెటరీలకు Powers ఉన్నాయేమో తెలియదు. కాని అందరి మెంబర్లకు houses కలిపిస్తారా?

మిస్టర్ స్పీకర్:—నరసింహాప్పారావుగారు సెలవిస్తున్న సంగతులను బాగా ఆలోచిస్తున్నారు. అందువల్ల House Committee ని నామినేట్ చేస్తున్నాను. దానికి డెప్యూటీ స్పీకరు అధ్యక్షులుగా ఉంటారు. ఆ కమిటీలో నివారంతా, మీరేది కావాలంటే అవన్నీ చూస్తారు మీకు సంపూర్ణమైన సంతృప్తి కల్గటానికి నేను ప్రయత్నము చేస్తున్నాను.

Business Advisory Committee

Mr. Speaker:—Under rule 37 of the Andhra Pradesh Legislative Assembly Rules, I nominate the following members to be the members of the Business Advisory Committee.

1. Sri N. Sanjeeva Reddi, Leader of the House.
2. ,, P. Ranga Reddi, Government Chief Whip.
3. ,, P. Sundarayya Leader of Communist Party.
4. ,, R.B. Ramakrishna Raju, Leader of the Nationalist Party.
5. ,, B. Rathnasabhapathi, Leader of the Socialist Party.
6. ,, Mir Ahmed Ali Khan,

The Chief Minister (Sri N. Sanjeeva Reddi) :—May I know, Sir, when you have appointed Mr. P. Ranga Reddi as Government Chief Whip ? He was never appointed as Government Chief Whip till now. And I am surprised to hear it. I do not know who appointed him.

మిస్టర్ స్పీకర్ :—ఇదివరకువున్న Government Party Whip ను తీసికొంటున్నాము. కాంగ్రెస్ పార్టీయొక్క Chief Whip ను ప్రస్తుతము తీసి కొన్నాము. తరువాత మీరు మార్చుకొంటే వేరే వస్తారు. ఇంకొకరిని పెడితే నాకు అభ్యంతరం లేదు. గవర్నమెంటువారు వేరే Whip ను పెట్టలేదుగనుక, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ Governing Party కనుక, Government Whip ని వచ్చులోపున వారిని వేస్తున్నాను Congress Party వేస్తే చిక్కు వస్తుంది. Communist Party Whip ను వేయాలి. అందరను వేయాలి. Government Party Whip ఉద్దేశ్యంలో ప్రస్తుతం వేశాను. మీరెప్పుడు Whip వేస్తే అప్పుడే వస్తారు. అలాగే leaders మారినా వస్తారు.

శ్రీ ఎన్. పి. చంగల్‌రాయ నాయుడు :—రంగారెడ్డిగారిని Chief Whip గా ఎప్పుడు ఎన్నిక చేసినారు. మీరు appoint చేయవచ్చునా ?

మిస్టర్ స్పీకర్ :—ఆంధ్రస్టేటు ఆంధ్రప్రదేశ్ స్టేటు అయినది. తెలంగాణంలో బై-ఎలక్షన్స్ గావచ్చినవి. పాత ఆర్గనైజేషన్ మారే వరకు ప్రస్తుతము ఎవరినో ఒకరిని అంగీకరించాలి. కనుక వారిని అంగీకరిస్తున్నాను.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ (చిన్నకొండూరు) :–Governing Party Whip న్ను తీసుకోవలసిన అవసరం ఉంటుందా.

మిస్టర్ స్పీకర్ :—ఇదివరకు ఉన్నవారినే ఇప్పుడు కూడా వేశాము. అయితే తెలంగాణా నుంచి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ గారిని వేశాము.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—కాంగ్రెస్ పార్టీనాయకుడుగా ఎన్నుకొంటే శాసన సభా నాయకుడుగ్గా అయిపోతారని చెప్పారు. ఇది ఏ రూలు ప్రకారము అవుతుందో తెలియ చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—దేనిని ?

శ్రీ పి. సుందరయ్య :—కాంగ్రెస్ పార్టీనాయకుడుగా శ్రీ సంజీవరెడ్డి ఎన్నికయ్యారు. అందుచేత వారే శాసన సభానాయకుడుగా అయిపోతున్నారని చెప్పారు. మాకు తెలిసిన సాంప్రదాయము ఏమిటంటే ముఖ్యమంత్రిగా మంత్రివర్గం తరఫున ఆయన శాసన సభానాయకుడిగా మంత్రి వర్గం నిర్ణయించటంవల్ల అయినారు. కాంగ్రెస్‌పార్టీ ఏనాయకుని ఎన్నుకొన్నదో ఈ శాసన సభకు పట్టదు. వారు శాసనసభకు క్రొత్తగా ఎన్నికైనారా ? లేక పాతగా ఎన్నికైనారా ? అన్నది మాకు అవసరములేదు. కాంగ్రెసు పార్టీనాయకుడు శాసన సభానాయకుడిగా ఉంటారని సెలవివ్వటం మన పార్లమెంటరీ సాంప్రదాయానికి ఏమాత్రము అనుగుణ్యముకాదు.

మిస్టర్ స్పీకర్ :—నేను చెప్పిందే సరియైనది. పెద్దపార్టీకి నాయకుడుగా ఉన్నవారు మంత్రివర్గాన్ని నడుపుతున్నారు. ఆయనే లీడరు. ఆయన ఇంకొకరిని పెడతాను, నేను పూర్తికే మంత్రిగా ఉంటాను, అంటేతప్ప అంతవరకు ఆయననే అంగీకరించాలి. వారంగీకరించక Leader of the House గా ఇంకొకరిని నామినేటు చేస్తానంటే వీరాకు నాకు ఆక్షేపణలేదు.

House Committee

Mr. Speaker :—Under Rule 202 of the Andhra Pradesh Legislative Assembly Rules, I nominate the following members to be the members of the House Committee for the financial year, 1957-58 :—

1. The Deputy Speaker (Ex-officio Chairman).
2. Sri L. Lakshmana Dass.
3. ,, Dawar Hussain.
4. Srimati C. Ammanna Raja
5. Srimati Arutla Kamala Devi.
6. Sri Manthena Venkata Raju.
7. ,, P. Sundarayya.
8. ,, Ravi Narayana Reddi.
9. ,, K. V. S. Padmanabha Raju.
10. ,, B. Satyanarayana Rao.
11. ,, V. Kurmayya.
12. ,, M. S. Rajalingam.
13. ,, P. Narasimhappa Rao.
14. ,, Alluri Bapineedu.
15. ,, A. C. Subba Reddi.
16. ,, Krishnamachari.

శ్రీమతి అమ్మన్నరాజా (అత్తిలి) :—అధ్యక్షా! వారిని consult చేసివేశారా, లేక ఏలావేశారో తెలియజేస్తారా?

మిస్టర్ స్పీకర్ :—అక్కడ కాపరం ఉన్న, వారు కనుక మీరంతా కలసి ఈ విషయాలు చూచుకొంటారని వేశాము. అక్కర లేకపోతే మరొకరిని వేస్తాము.

స్థానిక పరిపాలనా మంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి) :—అక్కర్లేదనటానికి వీలులేదండి.

మిస్టర్ స్పీకర్ :—అక్కరలేదని అనటము లేదు. ముందుగా consult చేయలేదని అంటున్నారు.

శ్రీ అల్లూరి వెంకటరామరాజు (రాజోలు-జనరల్) :—Committee ఉపాధ్యక్షులు దానికి ప్రెసిడెంటుగా ఉంటారని చెప్పారు. ఉపాధ్యక్షులెవరో ఇంతవరకు తెలియలేదు.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు ఉపాధ్యక్షులు శ్రీ కల్లూరి సుబ్బారావుగారు 16వ తారీఖున ఎవరో ఒకరు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడేటంతవరకు వారే ఉంటారు ఎవరిని నియమించినా ఉపాధ్యక్షునిగా వేశానుకాని వ్యక్తిగా కాదు.

Constitution of the Committee on Public Accounts

Sri N. Sanjeeva Reddi : Mr. Speaker, Sir, I beg to move :

"That with reference to rule 165 of the Rules of Procedure and Conduct of Business of the Andhra Legislative Assembly made under clause (1) of Art. 208 of the Constitution of India, this Assembly do proceed on a date to be fixed by the Speaker to elect fourteen members, to be members of the Committee on Public Accounts for the financial year 1957-58."

[The hon. Member Sri Vavilala Gopalakrishnayya was seen standing].

Mr. *Speaker :*—Will the hon. Member resume his seat ?

When the Speaker is on his legs, no member should rise in his seat.

(Pause)

Mr. Speaker :—The question is :

"That with reference to rule 165 of the Rules of Procedure and Conduct of Business of the Andhra Legislative Assembly made under clause (1) of Art. 208 of the Constitution of India, this Assembly do proceed on a date to be fixed by the Speaker to elect fourteen members, to be members

of the Committee on Public Accounts for the financial year 1957-58."

The motion was adopted.

Mr. Speaker :—In accordance with the regulations made by me for the conduct of election according to the principle of proportional representation by means of single transferable vote, I fix 3 p.m. on 16th April, 1957 as the date on or before which notice of nominations for election to the Committee on Public Accounts should reach the Secretary.

If the number of candidates nominated exceeds the number of vacancies to be filled namely, fourteen, there will be an election, the date and time of which will be intimated later.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) :—అధ్యక్షా, నేనొక పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను తమకు తెలియబరుస్తున్నాను. పబ్లిక్ అకౌంట్సు కమిటీని ఏర్పరచవలెనని ముఖ్యమంత్రిగారు మనముందు ఒక ప్రతిపాదనను పెట్టారు. ఆ ప్రతిపాదనపై సభ్యులు అభిప్రాయములను తెలిసికొనకుండగనే యీ నెల 16వ తేదీ 3 గంటల లోపల నామినేషన్లు తీసుకోవడం జరుగుతుందని చెప్పడం సరికాదేమో ననుకుంటున్నాను. యీ కమిటీ ఏర్పాటును గురించి సభవారి ఆమోదమును తీసుకున్న తరువాత ఫలానా తేదీ ఫలానా సమయంవరకు నామినేషన్లు తీసుకోగలమని చెబితే బాగుంటుంది. పబ్లిక్ అకౌంట్సు కమిటీ నిర్మాణమును గురించి ముఖ్యంగా శ్రీ గోపాలకృష్ణయ్యగారు ఏదో చెప్ప బోతున్నారు. ఆంధ్ర శాసనసభకు సంబంధించిన పబ్లిక్ అకౌంట్సు కమిటీలో 14 మంది మాత్రమే సభ్యులుండవలెనని వున్నది. అయితే ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుల సంఖ్య ఎక్కువ అయినది గనుక పబ్లిక్ అకౌంట్సు కమిటీలో కూడా ఎక్కువ మందిని వేయవలసిన అవసరమున్నది. కాబట్టి ఈ విషయమై సభ్యుల యొక్క అభిప్రాయములను తెలిసికొని, తరువాత సభ్యుల ఎన్నిక విషయం అనౌన్సు చేస్తే బాగుంటుందని నేను విన్నవించుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :—నేను శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారి అభిప్రాయముతో ఏకీభవిస్తున్నాను. హౌస్‌యొక్క అభిప్రాయములను తెలుసుకోవచ్చును. ఐతే యీ కమిటీ నిర్మించవలసినదని అసెంబ్లీ నిబంధనలలోనే ఉన్నది. గనుక అందురూ ఈ ప్రతిపాదనకు అంగీకరించారని నేననుకున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :—అధ్యక్షా, నేను ముఖ్యంగా రెండు విషయముల గురించి మొదట మనవి చేయదలచుకొన్నాను. ఐతే శ్రీ వెంకటేశ్వర్లుగారు కూడా మరొక విషయం జ్ఞాపకం చేసినారు. పబ్లిక్ ఎకౌంట్సు కమిటీ చేసిన సిఫార్సులను శాసనసభముందు పెట్టి వాటిపై శాసనసభ అభిప్రాయాలను అంగీకారాన్ని తీసుకోవలసిన సాంప్రదాయం వున్నది. మనం మద్రాసు అసెంబ్లీలో వున్నప్పుడు ఇట్టి విషయమే అచటకూడా చర్చకువచ్చింది.

మిస్టర్ స్పీకర్:—ఈ కమిటీలో 14 మంది సభ్యులుండాలా, లేక యింకా ఎక్కువమంది వుండాలా అనేది ఇప్పుడు ఆలోచించవలసిన విషయం. 14 మందిని ఎన్నుకోవలెనని రూల్‌లో వున్నది. కనుక ఆ 14 మందిని ఎన్నుకొనుటకు నేను ఒక తేదీ నిర్ణయించాలి. ఐతే శ్రీ వెంకటేశ్వర్లుగారు ఒక విషయం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుల సంఖ్య ఆంధ్ర శాసనసభ్యులకన్న ఎక్కువ గనుక పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ సభ్యుల సంఖ్యను పెంచవలెనని వారు చెప్పారు. దీని విషయమై తరువాత ఆలోచించుకో వచ్చును. కాని పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ ఏమి చేయవలెను, వారు ఏ విధంగా ప్రవర్తించవలె, అనేటటువంటి విషయములు ప్రస్తుతం రెలెవెంట్ కాదు గనుక ఆ విషయములను చెప్పకుండా యీ కమిటీకి 14 మందిని ఎన్నుకొనే విషయం గురించి చెప్పవలసినదని చెబుతున్నాను. ఈ విషయంలో తమ సలహాలు సభకు తెలుప వచ్చును.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య:—అధ్యక్షా, నేను చెప్పే విషయాలు ప్రస్తుతం మన ముందున్న ప్రతిపాదనకు రెలెవెంట్ relevant అని తమకు మనవి చేస్తున్నాను. పబ్లిక్ అక్కౌంట్సు కమిటీకి ఎన్నికలు జరుపవలెననే ప్రతిపాదన వచ్చినప్పుడే ఆ కమిటీ యొక్క నిర్మాణాన్ని, విధులను గురించి చెప్పుటకు అవకాశమేర్పడుతుంది. మరొక పర్యాయం అట్టి అవకాశం రాదు. పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ ప్రభుత్వ ఖర్చులను గురించి పరిశీలించిన తరువాత వారి నివేదికను శాసనసభముందు పెట్టవలసిన అవసరం వుంది. కాని యింతవరకు ఆ విధంగానే చేయనేలేదు. పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ యిదివరకు యిచ్చిన నివేదికను సభ్యులకు వెనుక యిచ్చారు. కాని దానిపై చర్చ జరుగలేదు. పబ్లిక్ అకౌంట్సు కమిటీ నివేదికను చర్చించడానికి అవసరమైన తీర్మానమును మేము ప్రతిపాదించాలో, లేక ప్రభుత్వంవారే ప్రతిపాదిస్తారో తేలలదు. యిదివరకు మద్రాసులో పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ ఇచ్చిన నివేదికను ఆర్థికమంత్రిగారు శాసనసభ ముందు పెడుతూ " It is placed for consideration " అని ఒక ప్రతిపాదన చేశారు. దానిపై పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ నివేదికను చర్చించి, ఆమోదించడమో, తిరస్కరించడమో జరుగుతూ వుండేది. ఐతే ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాతనుంచి, నాకు జ్ఞాపకమున్నంతవరకు పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ నివేదిక యీ సభలో చర్చకు రాలేదు. మేస్ పార్లమెంటరీ ప్రాక్టీస్‌లో పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ నివేదికలను శాసనసభ చర్చించవలెనని స్పష్టంగా వున్నది. మద్రాసులో అలాగే జరిగింది. పబ్లిక్ అక్కౌంట్సు కమిటీకి సంబంధించిన నిబంధనలు వెనుకటి వాటికి యిప్పుడున్న వాటికి ఎట్టి తేడా లేదు. అన్నీ యధా తథంగా వున్నాయి. పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ యొక్క సభ్యుల సంఖ్యను హెచ్చు చేయాలని తాముకూడా అనుకుంటున్నట్లు వినికిడి. ఐతే ఇదమిద్ధమని చెప్పలేను. ఈ విషయమై తాము ఆలోచించాలని కమిటీ నివేదికలను శాసనసభలో చర్చకు పెట్టే అవకాశం కల్పించ వలసినదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:—గోపాలకృష్ణయ్యగారు చెప్పిన విషయాలనుగురించి ప్రభుత్వంవారితో సంప్రదించి ఒక తీర్మానమును తెచ్చి, పబ్లిక్ అక్కౌంట్సు కమిటీయొక్క నివేదికలను గురించి చర్చించ కోవచ్చు. కాని యిప్పుడు మనముందున్న ప్రశ్న అదికాదు. మన రూల్సు ప్రకారం 14 మందిని మాత్రమే యీ కమిటీకి ఎన్నుకోవలసియుంది. మన సంఖ్య 196 నుంచి 301 కి పెరిగింది గనుక పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ సభ్యుల సంఖ్యను కూడా పెంచుకోవాలన్న విషయం మనం

తరువాత ఆలోచించుకోవచ్చు. ఈ విధంగా పెంచుకోవాలంటే మన రూల్సును సవరించుకోవాలి. అది ఉత్తరోత్తరా జరిగే విషయం. ప్రస్తుతం మన రూల్సు ప్రకారమే మనం 14 మందిని మాత్రమే ఎన్నుకోవలసి యుంది. అసెంబ్లీ నిబంధనలను సవరించుకొనే విషయం వేరు. గత హైదరాబాదు అసెంబ్లీ నిబంధనలలోని కొన్ని ముఖ్యాంశాలను కూడా మంచివి అనుకొన్న వాటిని మనం తీసుకోవచ్చు. అదే విధంగా అసెంబ్లీలో సభ్యులు మాట్లాడ వలసిన భాషలకు సంబంధించి సవరణలు కూడా క్రొత్తగా మనం తీసుకోవచ్చు. వీటన్నింటిని కలిపి రూల్సు మార్చుకోడానికి ఒక ఎడ్‌హాక్ కమిటీని వేస్తే బాగుంటుందేమో ననుకున్నాం. యీ విషయాలన్నింటిని సభా నాయకులంతా సంప్రదించి చేద్దాం. ఐతే ప్రస్తుతానికి మనముందున్న ప్రతిపాదనను యిప్పటి రూల్సు ప్రకారమే ఆమోదించుకోవలసి యుంది. తక్కిన విషయాల గురించి తరువాత ఆలోచించుకోవచ్చు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, శాసనసభ నిబంధనలను మార్చుకోడానికి ఎడ్‌హాక్ కమిటీని వేయవలసిన అవసరమున్నదని తమరు చెప్పారు. ఐతే అది తరువాత జరుగ వలసిన విషయం మన రూల్సులో చిన్నచిన్న మార్పులు చేయడానికి తమకు కొన్ని అధికారాలున్నాయి. వాటిని పురస్కరించుకొని పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ సభ్యులయొక్క సంఖ్యను 14 నుంచి పెంచే విషయమై తమరు ఆలోచించవలసి యున్నది. తమకున్న అధికారాలను పురస్కరించుకొని యీ హెచ్చింపు చేయవలసినదని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:—రూల్సును మార్చవలెనన్నట్లయితే అందుకు నిర్ణీతమైన ప్రొసీజరు వున్నది. అంతేగాని మన ఇష్టప్రకారం రూల్సును అతి త్వరగా మార్చుకోవడం ప్రొసీజరుకు వ్యతిరేకం ప్రస్తుతమున్న నిబంధనల ప్రకారం 14 మందిని ఎన్నుకుందాము ముందు ముందు రూల్సును మార్చుకొన్న తరువాత కావలసిన సవరణలు చేసుకోవచ్చు.

శ్రీ యన్. సంజీవరెడ్డి :—ఎప్పటికప్పుడు మన అవసరాలను బట్టి రూల్సును మార్చుకోడానికి వీల్లేదు. రూల్సును మార్చవలసిన అవసరమున్నట్లయితే అందుకు ఒక కమిటీని వేసి వారి ద్వారా రూల్సు మార్చుకోవచ్చు. ఆ విధంగా రూల్సు మార్చవలెనన్నట్లయితే మార్చండి నాకేమీ అభ్యంతరంలేదు. కాని రూల్సును మార్చేవరకు పబ్లిక్ అక్కౌంట్సు కమిటీలో 14 గురు సభ్యులు మాత్రమే ఉండక తప్పదు.

మిస్టర్ స్పీకర్ :—నేను యిదివరలో చెప్పినట్లు యీనెల 16వ తేది 3 గంటల లోపల పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ సభ్యులను ఎన్నుకునే నిమిత్తం నామినేషన్లు దాఖలు చేయాలని కోరుతున్నాను.

Constitution of the Committee on Estimates.

Sri N. Sanjeeva Reddi :—I beg to move :

" That with reference to rule 185 of the Rules of Procedure and Conduct of Business of the Andhra Legislative Assembly made under Clause (1) of Article 208 of the Constitution of India, this Assembly do proceed on a date to be

fixed by the Speaker to elect fourteen members, to be members of the Committee on Estimates for the financial year 1957-58".

Mr. Speaker :–The question is :

" That with reference to rule 185 of the Rules of Procedure and Conduct of Business of the Andhra Legislative Assembly made under Clause (1) of Article 208 of the Constitution of India, this Assembly do proceed on a date to be fixed by the Speaker to elect fourteen members, to be members of the Committee on Estimates for the financial year 1957-58 ".

The motion was adopted.

Mr. Speaker :–In accordance with the regulations made by me for the conduct of election according to the principle of proportional representation by means of the single transferable vote, I fix 3 p.m. on 16th April, 1957, as the date on or before which notice of nominations for election to the Committee on Estimates should reach the Secretary.

If the number of candidates nominated exceeds the number of vacancies to be filled namely fourteen there will be an election, the date and time of which will be intimated later.

Constitution of the Committee on Privileges

Sri N. Sanjeeva Reddi :–I beg to move :

" That with reference to rule 172 of the Rules of Procedure and Conduct of Business of the Andhra Legislative Assembly made under Clause (1) of Article 208 of the Constitution of India, this Assembly do proceed on a date to be fixed by the Speaker to elect ten members to be members of the Committee on Privileges for the financial year 1957-58 "

Mr. Speaker : The question is :

" That with reference to rule 172 of the Rules of Procedure and Conduct of Business of the Andhra Legislative Assembly made under Clause (1) of Article 208 of the Constitution of India, this Assembly do proceed on a date to be fixed by the Speaker to elect ten members, to be members of the Committee on Privileges for the financial year 1957-58 ",

The motion was adopted,

Mr. Speaker :–In accordance with the regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of the single transferable vote, I fix 3 p.m. on 15th April, 1957, as the date on or before which notice of nomination for election to the Committee of Privileges should reach the Secretary.

If the number of candidates nominated exceeds the number of vacancies to be filled, namely, ten, there will be an election, the date and time of which will be intimated later.

Papers laid on the Table of the House

Amendment to the Andhra Public Service Commission Regulations.

Sri N. Sanjeeva Reddi :–I beg to lay on the Table of the House, a copy of Notification issued with G.O.No. 121, General Administration (Services-A), dated 8-12-1956 making an amendment to the Andhra Public Service Commission Regulations in accordance with clause (5) of Article 320 of the Constitution.

Rules for the conduct of elections of Municipal Councillors

Sri K. Brahmananda Reddy :–I beg to lay on the Table of the House, under sub-rule (4) of Rule 35 of the Rules for the conduct of elections of Municipal Councillors, a copy of G.O. (Ms.) No. 401 L.A, dated 12-3-1957.

Rules for the Conduct of Elections of Municipal Councillors.

Sri. K. Brahmananda Reddy : I beg to lay on the Table of the House, under sub-rule (4) of Rule 35 of the Rules for the Conduct of Elections of Municipal Councillors, a copy of G.O. (Ms). No. 402 L.A, dated 12-3-1957.

Message from the Governor

Mr. Speaker :–I have to announce to the House that the following message dated the 9th April 1957 has been received from the Governor of Andhra Pradesh :

"In pursuance of Clause (3) of Article 207 of the Constitution of India, I, C, M, Trivedi, Governor of Andhra Pradesh

hereby recommend to the Andhra Pradesh Legislative Assembly the consideration of the Andhra Pradesh Mica Bill, 1957 ".

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, ప్రతిపర్యాయము కూడ గవర్నరుగారి ఆదేశాలను, సందేశాలను చదివే సాంప్రదాయము ఏమంత మంచిదికాదు. ఇది పాతకాలపు, బ్రిటిష్‌వారినాటి సాంప్రదాయము తప్పితే మరేమికాదు. ఇది ఇప్పటిపార్లమెంటరీ సాంప్రదాయము కాదు. Finance Bills గాని, లేక ఇంకేదైనా గాని అవి పంచేటప్పుడే, వాటికి గవర్నరుగారి అనుమతి తీసుకోవడం జరిగిందని వాటి మీద print చేసేస్తే సరిపోతుంది. ఆ సందేశాలు ఇక్కడ మీరు చదువనవసరం లేదు ఇదీ, భారతదేశములో స్వాతంత్ర్యము వచ్చిన తరువాత, పార్లమెంటు అవలంబిస్తున్న సాంప్రదాయము. కనుక, గవర్నరుగారు అనుమతి ఇచ్చినట్లు print చేస్తే సరిపోతుంది గాని వాటిని మీరు ఇక్కడ చదువడం అంతేమి బాగుండదు. Rules Committee వేసినపుడు, అదే ప్రకారం చేస్తామని హామీ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ :—దురదృష్టవశాత్తు ప్రస్తుతము ఉన్న Rules లో ఈ విధంగా ఉన్నది గనుక, దాని ప్రకారం కార్యక్రమం జరుపబడుతున్నది. Rules Committee ని వేసుకొంటున్నాము గనుక సభానాయకులతో మీరంతా ఆలోచించి, ఏ విధమైన అభివృద్ధికరమైన మార్పులు చేస్తే బాగుంటుందో ఆ విధంగా చేయవలెనని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, ఈ Finance Bill, వీటన్నింటికి కూడాను గవర్నరుగారి previous permission ఉండాలనేది Constitution లోనే ఉన్నది. అది Rules కు సంబంధించేది కాదని అనుకొంటాను, గవర్నరుగారి permission వచ్చిందని శాసనసభకు తెలియజేయడం కోసం, మీరు ప్రతిపర్యాయం లేచి ఆ Message ని చదివితేనే అది తెలియజేసినట్లవుతుందని అనుకోవడం సమంజసంగా లేదు. ఆ Bills ప్రకటించే టప్పుడే వాటిలో " Under the previous order of the Governor" అని గవర్నరుగారు అనుమతి ఇచ్చినట్లు print చేస్తే సరిపోతుంది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ఈ దేశానికంతకు ఆదర్శంగా ఉన్నటువంటి పార్లమెంటు, ఇప్పుడు ఈ పద్ధతినే అవలంబిస్తున్నది. మనము కూడా అదే పద్ధతి అవలంబిస్తే బాగుంటుంది. ప్రతి పర్యాయము గవర్నరుగారి సందేశాన్ని అధ్యక్షులు చదువడమనేది పూర్వకాలపు, బ్రిటిష్‌వారి సాంప్రదాయము గాని, నేటి పార్లమెంటరీ సాంప్రదాయం కాదు. నేడు పార్లమెంటు అవలంబిస్తున్న విధానాన్ని మనము కూడా అవలంబించుటకు rules ఏవీ అడ్డమురావు.

పరిశ్రమలు, కార్మిక శాఖా మంత్రి (శ్రీ వి. బి. రాజు) :—గవర్నరుగారు recommend చేయవలెననే దానికి ఎవరికేమి అభ్యంతరం లేదు. కాని వారి అనుమతి ఇచ్చినారు అనే దానిని ఆ బిల్లుమీద అచ్చువేయ వలెనా, లేక ఆ సందేశాన్ని ఇక్కడ చదువ వలెనా అనే సమస్య ఉన్నది. That will be considered.

మిస్టర్ స్పీకర్ :—దానిని మీరు కమిటీలో ఆలోచించండి.

The Andhra Pradesh Mica Bill, 1957.

Sri V. B. Raju: Mr. Speaker, Sir, I beg to introduce the Andhra Pradesh Mica Bill, 1957, and move that the Bill be taken into consideration at once."

అధ్యక్షా, ఆంధ్రరాష్ట్రము ఏర్పడకముందే, మద్రాసు ఉమ్మడి రాష్ట్రములో ఉన్న ప్రభుత్వము ఆనాడే ఇటువంటి శాసనాన్ని తీసుకురావలెనని ఆలోచించింది. కాని అదే సమయమున రాష్ట్ర విభాగము జరిగినందున ఆ ఏర్పాట్లన్నీ చేసుకోవలసియుండి నందున అప్పుడు ఆ ప్రభుత్వము విషయంలో ఎక్కువ శ్రద్ధ వహించలేక ఈ పనిచేయడానికి వీలు లేకపోయింది. ఆంధ్ర రాష్ట్రము ఏర్పడిన తరువాత ఈ విషయంలో సత్వర చర్య తీసుకోబడినది. అన్ని విషయాలు దృష్టిలో పెట్టుకొని ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లులో ఉన్న ముఖ్యాంశాలు ఇవి. Bihar Mica Act of 1947—బీహారు రాష్ట్రములో ఉన్న ఇటువంటి శాసనం మీదనే ఆధారపడి ఈ బిల్లు ఏర్పాటు చేయబడింది. మన ఆంధ్రప్రదేశ్‌లో Mica ఉత్పత్తి ఎక్కువగా నెల్లూరు జిల్లాలో జరుగుతుంది. నెల్లూరు జిల్లాలో 4093 ఎకరాల నుంచి ఈ mica ఉత్పత్తి చేయబడుతున్నది. దాదాపు లక్ష మణుగుల crude mica తీయబడుతున్నది. 1951 సంవత్సరంలో 80,000; 1952 సంవత్సరంలో 1,00,000; 1953 సంవత్సరంలో 86,000; 1954–55 సంవత్సరంలో 1,24,000 మణుగుల Mica ఉత్పత్తి జరిగింది. అయితే సరిగా ఇంతే తీశారా లేక ఇంతకంటె ఎక్కువ ఉత్పత్తి జరిగిందా అనే విషయం తెలుసుకోవడం చాలా కష్టము. ప్రభుత్వం దృష్టి లోకి, ఈ వ్యాపారం చేసేవారి దృష్టి లోకి, ఇంకా ప్రజల దృష్టిలోకి కూడా ఒక విషయం తేబడింది ప్రభుత్వమునకు royalty ద్వారా ఏదైతే ఆదాయంవస్తుందో, దానిని తగ్గించడంకొరకో లేక ఇవ్వకుండా ఉండడానికొరకో ఈ ఉత్పత్తిచేసేవారిలో కొంతమంది దానిని లెక్కలోనికి రానివ్వకుండా దొంగతనంగా తీసుకుపోతున్నారనే విషయం చాలా విరివిగా ప్రచారములో ఉన్నది. ఈ విధంగా ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రాకుండా నష్టం కల్పిస్తూ ఈ దొంగ వ్యాపారమనేది ఏదైతే చేయబడు తున్నదో దానిని అరికట్టడానికి ఇటువంటి శాసనం అవసరం. ఇప్పుడు కేంద్రప్రభుత్వము యొక్క Mineral Concession Rules అని ఏవైతే ఉన్నవో వాటి క్రిందనే, ఆ శాసనం క్రిందనే, mica క్రింద royalty వసూలు చేయుటకు rules ఏవైతే ఉన్నవో వాటి ద్వారా ఈ దొంగ వ్యాపారాన్ని అరికట్టడం చాలా కష్టము. అందుచేత శాసనసభ ద్వారా ఒక శాసనాన్ని తయారుచేసి దానిని అరికట్టడానికి ఆలోచించబడింది. ఆ ఉద్దేశంతోనే ఈ బిల్లు తేబడింది. ఈ బిల్లులో ఉన్న ముఖ్యాంశాలు ఇవి. mica ను భూమిలో నుంచి తీసేవారుగాని, వ్యాపారంచేసేవారుగాని లేక mica ఉన్న భూములు పొందినవారుగాని, వ్యాపారం చేయదలచుకొన్నవారుగాని, వీరందరికీ కూడా లైసెన్సులు, సర్టిఫికెట్లు ఇవ్వబడతాయి. అటువంటి లైసెన్సులు, సర్టిఫికెట్లు ఉన్నవారే వ్యాపారం చేయడానికి తగి ఉంటారు. అవి లేకుండా ఈ వ్యాపారం చేసినట్లైతే, లేక mica ఉత్పత్తిచేసినట్లైతే, అటువంటి వారు శిక్షకు, జరిమానాకు గురి అవుతారు. దొంగ వ్యాపారంచేసిన వారికి జరిమానా, దొంగతనంగా భూమి నుంచి ఉత్పత్తిచేసినవారికి జరిమానా శిక్షకూడా, విధింపబడుతుంది. నాలుగు రకాలుగా ఈ లైసెన్సులు, ఇవ్వబడతాయి.

(1) Miner's licence, (2) Digger's permit, (3) Proprietor's certificate, (4) Dealer's licence ఈ విధంగా నాలుగు రకాలుగా ఈ లైసెన్సులు, సర్టిఫికెట్లు ఇవ్వబడతాయి. Proprietor's licence గనుక పొందవలసి ఉంటె 300 రూపాయలు చెల్లించవలసి యుంటుంది. తరువాత, Miner's licence గాని Dealer's licence గాని పొందవలసి ఉంటే, దానికి కూడా 300 రూపాయలు చెల్లించవలసి యుంటుంది.

Digger's permit కావాలంటే అది స్వల్పము. ఒకే ఒక రూపాయి చెల్లించవలసి యుంటుంది. తరువాత ప్రతి సంవత్సరం లైసెన్సుగాని, సర్టిఫికేటుగాని రెవాన్యూచేసుకోవాలంటే, దానికి కొంత పన్ను చెల్లించవలసియుంటుంది. ఆ పనికొఱకు ప్రభుత్వ పక్షమున కొంత సిబ్బంది ఉండవలసివస్తుంది. దానిక్రింద కొంత డబ్బు ఖర్చు అవుతుంది. ఈ లైసెన్సుల ద్వారా, సర్టిఫికేట్లద్వారా వచ్చేడబ్బు ప్రభుత్వ రాబడిగా పరిగణించకుండా, ప్రభుత్వమునకు అక్కడ అయ్యే ఖర్చుకు సరిపోయేటట్లుగా ఈ నిర్ణయం చేయబడినది. రూ. 300 గాని, రూ. 100 గాని, రూ. 1 గాని, అదే దృష్టిలోపెట్టుకొని ఈ నిర్ణయం చేయబడినది. ఇప్పుడు, ఈ శాసనం ఎక్కువగా నెల్లూరు జిల్లాలో అమలులోకి వస్తుంది. ఆంధ్రప్రదేశం అంతటా అమలులోకి రావటానికి ఎక్కడ ఏ ప్రాంతంలో ఎప్పుడు అవసరమో ఆలోచించి తీసుకు వస్తాము. నెల్లూరు జిల్లాలో ఈ పరిశ్రమ బాగా ఉన్నది. భూమిలో మైకా తీసి బయటి దేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు. ఆ వ్యాపారం సక్రమ పద్ధతిలో నడపటానికి ఈ శాసనం తీసుకు రాబడింది. ప్రభుత్వ రాబడి హెచ్చు చేయుటకు, దొంగరాబడి అరికట్టుటకు, ఈ రెంటిని దృష్టిలో పెట్టుకొని ఈ బిల్లు తీసుకు రాబడినది కాబట్టి, దీనిని పాస్ చేయుటకు ఈ శాసన సభకు అభ్యంతరం ఉండదని ప్రభుత్వం భావిస్తున్నది. వెంటనే ఈ శాసనము అమలోనికి రాగలందులకు, తొందరగా పాస్ చేయటానికి శాసన సభ్యులు సహాయ పడెదరని ఆశిస్తూ, నేను విరమిస్తున్నాను.

Mr. Speaker : Motion moved.

"That the Andhra Pradesh Mica Bill, 1957, be taken into Consideration at once".

(Pause)

Mr. Speaker :—The hon. Members, Sri Vavilala Gopalakrishnayya, Sri B. Rathnasabhapathi, Sri Pillalamarri Venkateswarlu and Sri B. Sankaraiah have given notice of amendments to the effect that the Bill be referred to a Select Committee. So, let these hon. Members move that amendment and discuss that.

శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం—జనరల్) :—అధ్యక్షా, చర్చ మొదలు పెట్టేముందు ఒక విషయం తెలుసుకొనగోరు చున్నాను. దొంగ మైకా వ్యాపారం అరికట్టుటకు ఇప్పుడు వున్న రూల్సుకు, క్రొత్తగా వచ్చే రూల్సుకు ఉండే తేడా ఏమిటి? ఆ విషయం మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం చేసిన శాసనం ఏదీ లేదు. Mineral Concession Rules of 1949 అని వున్న కేంద్ర ప్రభుత్వం రూల్సు ప్రకారం మైకామీద మణుగుకు యింత పన్ను అని వేయవచ్చును. ఆ రూల్సు ప్రకారము crude mica మీద మణుగు 1 కి రూ. 1 పన్ను Trimmed mica మీద అనగా బాగు చేయబడిన మైకా మీద మణుగు 1 కి రూ. 3, waste మీద అనగా ఉపయోగం కాని మైకామీద మణుగుకు రూ. 0–2–0. ఈ విధంగా వివిధరకాల మైకా మీద రాష్ట్ర ప్రభుత్వం పన్ను వేయడానికి అధికారంవున్నది. లైసెన్సు పొంది భూమిలోనుంచి మైకా తీసిన తరువాత ఆ మైకా, గని దాటిన తరువాత, ప్రభుత్వం ఏమీ చేయజాలదు. ఆ భూమిలోని మైకాకు, గని వద్దనే లెక్కలు సరిగా చూపిస్తే ప్రభుత్వం వాటిని చూసి పన్ను వేయటానికి ప్రయత్నిస్తుంది గాని, మైకా, ఆ గని సరిహద్దు దాటిన తరువాత, దానిమీద చర్య తీసుకొనుటకు ప్రభుత్వమునకు అధికారం లేదు. ఒకసారి గనినుంచి మైకా, ఫ్యాక్టరీకి వస్తే, దానిమీద ప్రభుత్వానికి కంట్రోలు పోతుంది. ఈ శాసనంద్వారా ప్రభుత్వం మైకా అనే పదార్థాన్ని కంట్రోలు చేస్తుంది. మైకాను గనినుంచి తీయుట, బాగు చేయుట, రవాణా చేయుట, అమ్మకము చేయుట,—అనే process ను ప్రభుత్వం control చేయగలుగుతుంది. త్రవ్వే వాడుగాని, మైకాను తీయించేవాడుగాని, రవాణాచేసేవాడుగాని, అమ్మే వాడుగాని, లైసెన్సు, పర్మిట్సు లేకుండా చేయటానికి వీలులేదు. తుపాకీ మొదలైన ప్రమాదకర వస్తువులు లైసెన్సు లేకుండా ఏ విధంగా ఉంచుకొనలేమో, అదే విధంగా దొంగతనంగా జరిగే మైకా వ్యాపారం అరికట్టడానికి యింత ప్రాముఖ్యం యివ్వబడుతున్నది. దీనివలన రెండు లాభాలు ఉన్నవి. రాయల్టీద్వారా వచ్చే ప్రభుత్వాదాయం పెరుగుతుంది. దొంగ వ్యాపారం పోతుంది. ఈ దృష్టితో ఇప్పుడు బిల్లు తేబడినది. ఇప్పుడు వున్నటువంటి రూల్సు ప్రకారం ప్రభుత్వమునకు ఏమాత్రం అధికారం లేదు. మొట్టమొదటి సారిగా యిటువంటి శాసనం మైకా విషయంలో తీసుకు రాబడుతోంది. ఇతర ఖనిజములు ఇనుముగాని, రాగి గాని, ఇత్తడి గాని, బొగ్గు గాని,— ఇటువంటి వాటిమీద కంట్రోలు లేదు. తక్కిన ఖనిజాలకు అవసరమని తోస్తే తరువాత వేరే శాసనం చేయబడుతుంది. ఇంతవరకు మైకాను కంట్రోలు చేసే అధికారం ప్రభుత్వమునకు లేకుండెను. అటువంటి అధికారం ఈ శాసనంద్వారా తీసుకోబడుతున్నది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— On a point of information, Sir, రాయల్టీస్ ద్వారా మొత్తం ఎంత ఆదాయం వస్తుందో తెలియ జేస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ఇందాక మనవి చేశాను. రూ. 80 వేలనుంచి 1 లక్ష వరకు వస్తుంది. మైకా వ్యాపారం ఏ విధంగా వుంటుందంటే దొంగ వ్యాపారమే కాకుండా చాలా fluctuating గా ఉంటోంది. ఈ వ్యాపారం బయట దేశాలమీద ఆధారపడి ఉన్నది. ఒక్కొక్క సంవత్సరం ఎంతో ఎక్కువ మైకా ఎగుమతి అవుతూ వుంటుంది. ఒక్కొక్క సంవత్సరం కాదు. ఇది irregular గా ఉన్నది. దీనిని ఇప్పుడు regulate చేయాలనే ఉద్దేశంతో యిది తేబడినది. ఆదాయం రూ. 80 వేలనుంచి 1 లక్షవరకు ఉన్నది.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి (భువనగిరి) :—ఎంతమంది కార్మికులు పని చేస్తున్నారో చెప్ప గలరా ?

శ్రీ వి. బి. రాజు :—ఆ information యిప్పుడు నా దగ్గర లేదు. I can supply that information to the hon. Member later.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి :—1 రూపాయి కార్మికుల మీద విధిస్తున్నారు కాబట్టి ఆ ప్రశ్న వేస్తున్నాము.

శ్రీ వి. బి. రాజు :—కార్మికులు అనే ప్రశ్న కాదు cottage industry మాస్టరుగా Digger స్వంత వ్యాపారం చేయదలచుకుంటే 1 రూపాయి పన్ను యివ్వాలి.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి :—Labourer అని అన్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ కె. (వెంకటరావు) :—ఇంకొకరిని labourer గా employ చేసుకుంటే labourer ఉంటాడు గాని తనంతట తానే స్వయంగా చేసుకుంటే labourer ఎట్లా అవుతాడు?

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—అధ్యక్షా! ఆంధ్రదేశములో ఉన్నటువంటి ముఖ్యమైన పరిశ్రమలలో మైకా పరిశ్రమ చాలాప్రధానమైనది. దానివల్ల మన ప్రభుత్వమునకు రావలసిన ఆదాయం రావటంలేదని, ఆ పరిశ్రమమీద లాభాలు సంపాదించినప్పటికీ, ప్రజానీకం పొందవలసిన ప్రయోజనం పొందుటలేదని, ముఖ్యంగా ప్రభుత్వం ద్వారా రావలసిన ఆదాయం రావటంలేదని అందరం అనుకొంటున్నాము. ఇప్పుడు మైకా వ్యాపారాన్ని కంట్రోలు చేయుటకు ఈ బిల్లును తీసుకవచ్చారు. దాదాపుగా దీనిని వ్యతిరేకించేవారు ఎవరూలేరు. అయితే దీనితో పాటు ఒక financial statement—ఎంత ఆదాయం వస్తున్నది, ఎంతమంది ఉన్నారు, అంచనాలు ఇస్తే బాగుండేది. మిత్రులు ఇన్ని ప్రశ్నలు వేయకుండా తప్పిపోయేది. ఇప్పటికీ మంత్రిగారు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగాలేదు. ఇచ్చినంతవరకు సంతోషమే కాని పూర్తిగా లేదు.

శ్రీ కె. వెంకటరావు :—అట్లా అనకండి, ఉన్నంతవరకు చెప్పారు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—ఏమీ చెప్పకుండా ఉండలేదు. కొంతవరకు చెప్పారు. అంతవరకైనా విన్నాము. సంతోషం—కాని ముఖ్యమైన సమస్యలు వచ్చినప్పుడు, ఈ పరిశ్రమ ఎవరు నడుపుతున్నారు, వారి పెట్టుబడిఎంత, దొంగ వ్యాపారం సాగుతున్నప్పుడు ఆ పెట్టుబడులకు దీనికి తేడా ఎంత వస్తున్నది? ఎంతవరకు కంట్రోలు చేయటానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించింది; ఈ ప్రభుత్వమునకు అధికారం లేకపోవుట వలన ఎంత కుంటుపడింది, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వమునకున్న అధికారులు మనం తీసుకొని ఉపయోగించుకుంటే మనకు ఎంత ఆదాయం వస్తుంది,—మొదలైన వివరాలు ఉంటే సంతృప్తికరంగా ఉండేదని ఆర్థిక మంత్రిగారికి, పరిశ్రమల మంత్రిగారికి మీద్వారా నేను మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—మీ అమెండ్‌మెంట్‌ను మూవ్ చేయండి. చర్చిద్దాం.

Sri Vavilala Gopalakrishnayya :—Sir, I beg to move :

"That the Bill be referred to a Select Committee",

సెలెక్టు కమిటీకి ఎందుకు పంపవలెనంటే ఇప్పుడు ఈ బిల్లులోఉన్న provisions ఎంతవరకు సరిపోతాయి, ఈ వ్రాసిన క్లాజులవల్ల అనుకున్న ఆశయం సమగ్రంగా నెరవేరుతుందా, —అనే విషయాలు శ్రద్ధగా పరిశీలించవలసి యున్నది. ముఖ్యంగా సెంట్రలు గవర్నమెంటు ఇచ్చిన Mineral Rules దొరుకుట కష్టముగా ఉన్నది. వ్యాపారస్థులు కూడా ఎక్కడో ఢిల్లీలో కొనుక్కొని తంటాలు పడుతున్నారు. సామాన్య జనులకు దొరుకుటలేదు. ఇవి ఎల్లా అమలు జరుగుతున్నవో తెలుసుకొనుటకు అవకాశం లేకుండా ఉన్నది. ఆ రూల్సు కొరకు ఎంత ప్రయత్నించినా దొరకుటలేదు. ఆ రూల్సుకు కాపీ వ్రాసుకొందామన్నా అవి దొరకనటువంటి దురదృష్టస్థితిలో ఉన్నాం. ఈ బిల్లు రెండు మార్లు చదివాము. కాని ఆ రూల్సు లేకపోవటంవలన దానికి, దీనికి తేడా ఏమిటో తెలుసుకొనుటకు వీలులేకుండా ఉన్నది. ఏవిధంగా ఇవి సమగ్రం చేయగలమో తోచుటలేదు. ఈ బిల్లు చూస్తే, మైకా వ్యాపారంమీద కంట్రోలు ఉంటుందని చెప్పుతున్నారుగాని, దొంగ వ్యాపారము చేయటంలో వారు దాని తప్పించ టానికి ప్రయత్నం చేసేదానిలో ఇంకా ఎక్కువ కట్టుబాట్లు చేయటానికి Clauses లేవేమోనని అభిప్రాయ పడుతున్నాను. అందువల్ల ఒక కమిటీ ఉన్నట్లయితే వారు సమగ్రంగా విచారణచేసి సూచనలు చేసేందుకు వీలుంటుందని, ఈ బిల్లును కమిటీకి refer చేయవలెనని కోరుతున్నాను. మొత్తంగా ఈ శాసన సభముందు బిల్లు చర్చకు వచ్చేటప్పుడు మంత్రిగారు financial implications, ఆదాయ వివరములు, ప్రయోజనములు, దానికి సంబంధించిన ఇతర వివరములన్నీ ఇవ్వవలెనని కోరుతున్నాను. దీనిని ఇతర జిల్లాలకు తరువాత అన్వయిస్తామని మంత్రిగారు చెప్పారు. ఏ ఏ జిల్లాలకు అన్వయిస్తారు? ప్రభుత్వం ఏమను కుంటోంది? కొత్త జిల్లాలుకాదు, యివ్వాళ ఉన్నటువంటి జిల్లాల విషయం—గవర్నమెంటు జియాలాజికల్ సర్వేను బట్టి ఉన్న జిల్లాలు విషయం—తెలిపితే బాగుంటుందని కోరుతూ ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలని కోరుతున్నాను.

శ్రీ బి. రత్న సభాపతి (బద్వేలు):—అధ్యక్షా, ఈ మైకా పరిశ్రమ అనేదానిని గురించి మిత్రుడు వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు ఆంధ్రదేశములో ఒక పెద్దపరిశ్రమగా యున్నది. ఈ పరిశ్రమవల్ల ప్రభుత్వానికి 80 వేలో, ఒక లక్షవరకు రాబడి వస్తున్నట్లు చెప్పి నారు కాని వ్యక్తులకు యీ పరిశ్రమవల్ల వచ్చే లాభము చూస్తే ఒక్కొక్కరు సంపాదించుకునే దానికి ప్రభుత్వమునకు వచ్చే ఆదాయమును పోల్చి చూస్తే, నిజముగ ఎలాంటి సంబంధము లేనట్లు కన్పిస్తున్నది. ఈ మైకా పరిశ్రమను గురించి ఉదాహరుగా నాకు తెలిసినంతవరకు ఆలో చించి చూస్తే ఒక్కొక్క వ్యక్తి సం. కు పది లక్షలు, ఇరవై లక్షలు కేవలము లాభము రూపములో సంపాదించుకుంటున్నట్లు కనబడుతున్నది. ఈ విధముగ లాభములు సంపాదించుకునేవారు చాలా మంది ఉంటున్నారు. నెల్లూరు జిల్లాలోని ఒక్క గూడూరు తాలూకాలోనే సుమారు నూరు మంది పైగా పెద్దపెద్ద పెట్టుబడిదార్లు, సాహుకార్లు లక్షలు, కోట్లు సంపాదించుకునేవారు ఉంటున్నారు. ఈ విషయము అందరికీ తెలిసిన విషయమే. ఒక్కొక్కరు పది లక్షలు, ఇరవై లక్షలు, యింకాపైగా సంపాదించుకుంటూంటే, దీనివల్ల ప్రభుత్వానికి వచ్చే లాభము చూస్తే ఒక లక్షవరకే వస్తున్నదని మంత్రిగారు చెప్పారు. ఇలాంటి పెద్ద పరిశ్రమ ప్రైవేటు వ్యక్తుల చేతులలో ఉండే బదులు ప్రభుత్వమే దీనిని take up చేస్తే బాగుంటుందని నా అభిప్రాయము ఈ విషయము ప్రభుత్వము దీర్ఘాలోచన చేయవలసిన అవసరమున్నది అందరికీ వచ్చే లాభము

లెక్కచూస్తే కోట్లకొలది ఉన్న ప్రభుత్వము take up చేస్తే, యీ లాభము అంతయు ప్రభుత్వానికే ఉంటుందిగదా! వ్యక్తులచేతులలో యీ పరిశ్రమను విడిచినందువల్ల పభుత్వానికి వచ్చే ఆదాయము జారవిడుచుకుంటున్నట్లు తేలుతున్నది. కాబట్టి ఈ పరిశ్రమను ప్రభుత్వము ఎందుకు take up చేయకూడదు? ఈ పరిశ్రమ యొక్క అధికారము కేంద్ర ప్రభుత్వము చేతిలో ఉంటే, దానినివారివద్ద నుంచి తీసుకుని, చక్కగా రాష్ట్ర ప్రభుత్వము నడిపితే, దానిమీద నుంచి వచ్చే లాభము మనరాష్ట్రములోని అభివృద్ధి కార్యక్రమాలకు ఎక్కువగా వినియోగించటానికి ఎంతో తోడ్పడగలదని నేనువేరే చెప్పనక్కరలేదు. కాబట్టి ఈ విషయమును గురించి ప్రభుత్వము దీర్ఘాలోచన చేసి ప్రభుత్వమే take up చేస్తుందని ఆశిస్తున్నాను.

కార్మికులను గురించి, చిన్నచిన్న వ్యాపారస్థులను గురించి కూడ యిక్కడ ఒక ప్రస్తావన వచ్చింది. వీరిని గురించి మనము ఏదైనా ఒక చట్టము చేసేటప్పుడు, రాష్ట్రములో వీరు అధిక సంఖ్యాకులుగా ఉన్నారు గనుక, వారు ఏర్పాటు చేసుకున్న సంఘముల representatives తో సంప్రదించి, వారివారి అభిప్రాయములను సేకరించి వారియొక్క అభివృద్ధికి ఉపయోగకరముగా ఉండేటట్లుగా చేయవలసిన అవసరము ఉంటుంది. కాబట్టి నేను చెప్పిన ఈ రెండు విషయములను ప్రభుత్వము సంపూర్ణముగా ఆలోచించి చట్టము చేసేటప్పుడు, యీనాడు తెచ్చిన యీ బిల్లును సెలెక్టు కమిటీకి పంపించినట్లైతే, అక్కడ దీనికి సంబంధించిన విషయములు పూర్తిగా చర్చించటానికి వీలుకలుగజేసినట్లవుతుంది. ఈ ఉద్దేశ్యముతోనే యీ సవరణను నేను బలపరుస్తున్నాను.

Mr. Speaker: Motion moved.

"That the Bill be referred to a Select Committee".

కనుక యీ బిల్లును, సెలెక్టు కమిటీకి పంపించవలెను అనే సవరణను, యీ రెండింటిని సభ్యులు చర్చించవలసిందిగా కోరుతున్నాను. ఈ సవరణను మంత్రిగారు అంగీకరిస్తున్నారా?

శ్రీ వి. బి. రాజు :—మాట్లాడదలచిన మెంబర్లు అందరు మాట్లాడిన తరువాత, నేను సమాధానము యివ్వదలచుకున్నాను.

శ్రీ పి. రామాచార్యులు (ధర్మవరం—జనరల్) :—అధ్యక్షా, ఈ బిల్లుతో జతపరచిన Statement of objects and reasons on " The Practice of smuggling mica from non-Royalty paying area to Royalty paying areas so as to evade the payment of Royalty and other taxes to the Government has been prevalent in the mica mining areas".

అని ఉన్నది. ఇదినాకు reasonable గా కన్పించడము లేదు. ఇందులో ఏదైనా తప్పుఉన్నదేమో ప్రభుత్వము ఆలోచిస్తుందా? తప్పు ఉంటే దీనిని సవరించటానికి అవకాశము ఏదైనా ఉందేమో ఆలోచించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు :—"The practice of smuggling mica from Non-Royalty paying area to Royalty paying areas so as to evade the payment of Royalty"

అంటే, నెల్లూరు జిల్లాలో కొన్ని ప్రాంతాలు ఎట్లా ఉన్నవి అంటే అక్కడ భూములు మీద హక్కులు ఎవరైతే పొంది ఉన్నారో, వారు, యింకా యితర శ్రోత్రియందార్లు కూడ ఉన్నారు. అలాంటి భూములలో మైకా తీస్తే, అక్కడ రాయల్టీ ప్రభుత్వానికి యివ్వనవసరము లేదు. అలాంటి ప్రదేశాలలోనుంచి తీసిన మైకా ను రహస్యముగా రాయల్టీ కట్టే ప్రదేశాలలోనికి జార వేస్తున్నారు. ఇలాంటి మైకాను ప్రభుత్వోద్యోగస్థులు పట్టుకుంటే, యీ మైకా యిక్కడిది కాదు. Non-Royalty paying area కు సంబంధించినదని చెప్పి తప్పుకుంటున్నారు. అటువంటప్పుడు దానిమీద Royalty వసూలు చేయటానికి వీలు లేకుండా పోతున్నది. ఈ విధముగా ఎంతోమంది చేయడమువల్ల ప్రభుత్వానికి రావలసిన ఆదాయము రాకుండా పోతున్నది. కాబట్టి Royalty paying area అని, Non-Royalty paying area అని భేదము లేకుండా, ఆ ప్రాంతము మొత్తము అంతటి మీద ప్రభుత్వానికి అధికారము ఉండేటట్లు యీ బిల్లును తేవడము అయింది. గనుక దీనిని Select Committee కి పంపవలసిన అగత్యము లేదు.

మిస్టర్ స్పీకర్ : ఆ విషయము అంతా పూర్తిగా తరువాత చెప్పవచ్చును. ముందు మాట్లాడదలచిన సభ్యుల నందరినీ మాట్లాడ నివ్వండి.

*శ్రీ బి. వి. యస్. ఎ. నరసింగరావు (కణితి) :—అధ్యక్షా, ఈ మైకా పరిశ్రమను గురించి బిల్లును చాలా కాలము క్రిందనే తీసుకుని వచ్చిఉండవలసినది. ఇప్పటికే చాలా ఆలస్యమైనది. మైకా వ్యాపారములో వ్యక్తులు చాల మంది లక్షలు కోట్లు గడిస్తున్నారు. దీనివలన smuggling కూడ చాలా జరుగుచున్నది. ప్రభుత్వానికి రావలసిన ఆదాయము రావడము లేదు. ఈ విషయము అందరికీ తెలిసినదే. Smuggling జరుపుతూ దొంగ వ్యాపారము చేయడము అరికట్టడానికి, ప్రభుత్వానికి రావలసిన ఆదాయము సక్రమంగా వసూలు చేయుటానికి ప్రభుత్వానికి యీ బిల్లు ద్వారా సంపూర్ణ అధికారము లభిస్తున్నది. ఇలాంటి బిల్లును శాసనము చేస్తే యిది చాలామంచి ఉద్దేశ్యమేనని నా భావన. సభ్యులు కొంతమంది దీనిని Select Committee కి పంపవలసిందిగా కోరుతున్నారు కాని, ఆ విధంగా చేస్తే Select Committee ను ఏర్పాటు చేయడము, అది విచారించి రిపోర్టు పంపడము, అది తరువాత బిల్లు రూపములో రావడము, శాసనముచేసి అమలు జరుపడము అంటే, ఇది అంతా కాలయాపన తప్ప మరేమీకాదు. ఈ బిల్లు విషయములో ఇక మీదట ఏ మాత్రము ఆలస్యము జరగకుండా, వెంటనే శాసనము చేసి అమలు పరిస్తే మంచిదని యిక్కడ చాలామంది సభ్యులు అభిప్రాయ పడుతున్నారు. కాబట్టి దీనిని Select Committee కి పంపించడమనే ఆలోచన సమంజసమైనదికాదు. బీహారు రాష్ట్రములో యీ మైకా పరిశ్రమను గురించిన శాసనము ఏ విధముగా కట్టుబాట్లతో అమలుజరుగుచున్నదో, అదే మాదిరిగా యీ రాష్ట్రములో అమలు జరపటానికి యీ బిల్లు తయారు చేయబడింది. కాబట్టి దీన్ని త్వరలో శాసనముచేస్తే, ప్రభుత్వానికి రావలసిన ఆదాయము జారిపోకుండా త్వరలో నిలవబెట్టుకోటానికి ప్రభుత్వానికి అవకాశం ఏర్పడుతుంది. దీనిని సెలెక్టు కమిటీకి పంపనవసరము లేదు అనేసభ్యులతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. సభ్యులందరు కూడ యీ బిల్లును తక్షణము పాసు చేయటానికి తోడ్పడవలసిందిగా కోరుతూ, యీ బిల్లును సెలెక్టు కమిటీకి పంపనవసరము లేదని చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ షేక్‌మౌలాసాహెబ్ (ఉదయగిరి) :—అధ్యక్షా, మైకావ్యాపారానికి సంబంధించిన యిలాంటి బిల్లును ప్రభుత్వమువారు ప్రవేశపెట్టుతున్నందులకు సంతోషమే కాని ప్రభుత్వానికి ఈ వ్యాపారముద్వారా కోట్లకొలది ఆదాయము వస్తుందని గుర్తించినట్లు కనుపించలేదు. ఈ మైకావ్యాపారానికి లైసెన్సు ఇచ్చే పద్ధతి ఇతర దేశాలకు ఎగుమతి చేయటానికి ఏర్పాటు చేశారు. ఈ పరిశ్రమవల్ల ప్రభుత్వానికి శాశ్వతముగా కోట్లకొలది రూపాయలు ఆదాయము రాగల అవకాశములున్నవి. ఇప్పటివరకు ఏదో దొంగ వ్యాపారము జరుగుతున్నదని చెబుతున్నారు. ఈ వస్తువును ఇతర దేశాలలో ఎక్కువగా వుపయోగిస్తున్నారు. ఇది ఎన్నో సంవత్సరాలుగా. జరుగుచున్నది. ప్రభుత్వము దీనివల్ల ఎంతలాభము గడించవచ్చునో యిప్పటికీ గుర్తించినట్లు లేదు. ఎవరుకూడా ఏ విధమైన సహాయము చేయకుండా ప్రభుత్వానికి అధికాదాయము రాగలదు. ఇలాంటి ఖనిజములు మన రాష్ట్రములో పెక్కు చోట్ల దొరుకుతాయి. Licence యిచ్చే పద్ధతిని మాత్రము నేను పూర్తిగా ఆమోదిస్తున్నాను. ప్రభుత్వము Royalty వసూలు చేసే బదులు భూమిలో దొరికే దానిని గుర్తించి, బండికి యింత అనో, యింత తూనికకు యింత అనో ప్రభుత్వము వసూలు చేస్తే, యింకా ఎంతో ఆదాయము రాగలదు. మంత్రిగారుచెప్పిన లెక్కల ప్రకారము మన రాష్ట్రములో నాలుగు వేల చిల్లర ఎకరాలలో ఈ మైకా వున్నందువల్ల యీ భూమిని సాగుచేయనందున గనులు బొక్కలు త్రవ్వి భూమి సాగున్నాలాయికు చేసినందున ప్రభుత్వానికి యిక్కడనుంచి land revenue రావడము లేదని అన్నారు. దీనివల్ల ప్రభుత్వము చాలా నష్టపడ పోతున్నది. ఈ licence యిచ్చే జవాబుదారీ ప్రభుత్వము మీద పెట్టుకున్నంత మాత్రమున, యిది ఒక జవాబుదారీ యా అనిఅంటాను. అట్లా కాదు. 1937వ సంవత్సరమునకు పూర్వము గని హక్కులు పేరు, యాలం వేస్తారు. రాయల్టీ హక్కులు పేరు, వసూలు చేస్తారు. ఈ రాయల్టీ హక్కు కేంద్ర ప్రభుత్వానికి పోతున్నది. గనిహక్కు వేలము వేస్తే ఒక్క గూడూరు తాలూకానుంచే సంవత్సరానికి సుమారు రెండు కోట్ల రూపాయలకు పైగా రాగల అవకాశములు ఉన్నవని అంటున్నాను.

ఋా నాడు యీ మైకా వ్యాపారముద్వారా అధిక లాభములు సంపాదించి బంగళాలు కట్టుకున్నవారిని, కార్లలో తిరిగే వారిని చూస్తున్నాము. ఈ వ్యాపారము ధనము కలిగిన వారి సంపాదించుకున్నవారి చేతులలోనే వుంటున్నది. గనులలోని కూలీలు చెట్లక్రింద, చేమల క్రింద గుడిశలు అయినా ఉండీ లేని పేదజనము యొక్క అగచాట్లు ప్రభుత్వము గుర్తించినట్లు లేదు. కూలి నాలి చేసుకుని పేదవాళ్ళు పొట్టకూటికొరకు ఆ గనులలోనే తలదాచుకుని బ్రతుకుతున్నారు. వారికి ఇళ్ళు వసతి అయినా లేదు. ఆ గనులలో ఎంతోమంది అపాయములు జరిగి ప్రాణములు కోల్పోతున్నది మనకు తెలుసు. ఈలాంటి అపాయములవల్ల చాలా సంసారాలు నాశనము అయినవి. ఈ పేదవాళ్ళు ఏరోజు కూలీ ఆ రోజు తెచ్చుకుని పొట్టకు చాలాకుండా అవస్థలు పడుతూ జీవించితే, యిక వీరు ఆర్థికముగా ముందుకు ఎప్పటికి రాగలరు? కాబట్టి ప్రభుత్వము యిచ్చే licenses వీరికి కూడా అందరితోబాటు సమానముగా యిస్తే వీరిని కూడ ముందుకు తెచ్చినట్లవుతుంది. ప్రభుత్వానికి ఆదాయము కూడ హెచ్చు కాగలదు. ఎంతసేపటికిని ప్రభుత్వమువారు డబ్బుగలవారి వైపునే చూస్తున్నారు గాని, యీ పేదవాళ్ళ విషయము పట్టించుకోవడము లేదు. ఎలక్షనులలో ఓట్ల కోసము వెళ్ళినప్పుడు మన ప్రచారవ కనుగుణముగా వారు మనకు ఓట్లుయిస్తే గదా మనము ఇక్కడ కూర్చోకలుగుతున్నాము

పేదవాళ్ళవద్దనుంచి ఓట్లు సంపాదించుకొని వచ్చి, వారి సంగతి ఎత్తుకోకుండా ధనముగలవారి సంగతి ఎత్తుకోవడము న్యాయము కాదు. ఈ విషయము ప్రభుత్వము ముఖ్యముగా గుర్తించాలి. ప్రభుత్వానికి శాశ్వతముగా రాగల ఆదాయమును పోగొట్టుకొని, మరొక దారి చూస్తున్నారు. ఈ విషయము యింతవరకు ప్రభుత్వము ఆలోచించకుండా ఎందుకు ఊరకున్నదో తెలియడము లేదు. కాబట్టి గనుల హక్కును తప్పకుండా వేలము వేయడము మంచిదని, యీ పద్ధతిని ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు జరుపుతుందని ఆశిస్తున్నాను. ఈ సూచనను ఆమోదించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ దేశంనుంచి పరదేశానికి ఎగుమతి అయ్యేటటువంటి ముఖ్య పదార్థాలలో యుద్ధపరికరాలకు పనికివచ్చే సామాగ్రికి మాత్రమే ఈ licence అవసరం. ఇటువంటి దొంగవ్యాపారాన్ని సాగనివ్వకూడదు. ఈ మైకా యే కాకుండా ఇతర ఖనిజాలను కూడా ప్రభుత్వం తీసుకొంటారని నేను ఆశిస్తున్నాను. ఆదాయాన్ని 2 కోట్ల రూపాయలవరకు పెరిగేటట్లు చేయడమేగాకుండా అక్కడ కార్మికులకు సౌకర్యాలను కూడా కల్పించవలసి ఉన్నది. ఈ మైకా గనులలో పని చేసే టటువంటి వారు క్షయవ్యాధులతో క్రుంగిపోతున్నారు. వాళ్ళ కుటుంబాలు కూడా నాశనమై పోతున్నాయి. చావులకు కూలీలున్నూ, ఆదాయం పొందడానికి ధనికవర్గాలా? చావులక్కు తగినట్లు వాళ్ళకే ఈ ఆదాయ హక్కు చేకూరేటట్లు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. మొత్తం మీద ఎటువంటి బిల్లు పెట్టి నప్పటికీ majority ఉన్నదికదా అనే ఉద్దేశ్యంతో కాకుండా శాసనసభలో ఈ విషయం అందరికి తెలిపి అందరియొక్క ఆమోదము పొందాలి. మంత్రులుగా మీరు బిల్లులు తీసుకొచ్చి పెట్టి ఆమోదించండి అని చెప్పడం న్యాయంకాదు. ప్రభుత్వానికి 2 కోట్ల రూపాయల శాశ్వత ఆదాయము చేకూర్చేది గనుక ఈగని హక్కును వేలము వేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, మౌలా సాహెబ్‌గారు చెప్పినటువంటి ఉపన్యాసంతోను, వారి spirit తోను నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కార్మిక నాయకులుగా వచ్చినటువంటి నరిసింగరావుగారు, కార్మికుల విషయాలు ఇంకా మిగిలిన విషయాలు అన్నీమరచిపోయి ఈ బిల్లును ఏ విధంగా pass చేయాలనే ధోరణితోను Select Committee కి పంపించాలనే వాళ్ళంతా ఈ బిల్లును pass చేయడానికి ఆటంక పరుస్తున్నారన్నట్లుగా ఉపన్యాసం ఇచ్చి లేచిపోయారు. ఈ బిల్లు చాల అవసరమని మేమ్ము కూడా గుర్తిస్తున్నాము. దీనిని pass చేయాలనే అనుకొంటున్నాము. ఇంతవరకు pass కాకుండా ఉండటానికి కారణము ప్రభుత్వం తప్ప ఇంకెవరుకారు. ఈ బిల్లును Select Committee కి పంపించినట్లయితే ఏ విధంగా కాలయాపన అవుతుందో నాకర్థం కావడం లేదు. Pass అయిన తరువాత rules తయారు చేయడానికి కొంత కాలము పడితే పట్టవచ్చు. కాని ఒక్కొక్క proprietor కి 300 రూపాయలు వసూలు చేసుకోడానికి విపరీతమైనటువంటి కాలయాపనై పోయి వచ్చేటటువంటి ఆదాయం అంతా తల క్రిందులై పోతున్నట్లు ఉపన్యాసం చెప్పడం సరైనదికాదనుకొంటాను. ఈ బిల్లును జాగ్రత్తగా పరిశీలించాము. ఒకతడవకు రెండు తడవలు చదివాము. దానిలో మార్పులు చేయవలసినటు వంటి అవసరం చాల ఉన్నది. చిన్న కమిటీ కూర్చుని చర్చించేటట్లయితే మార్పులు చేయడాని

విలుగా ఉంటుందనే ఉద్దేశ్యంతోనే Select Committee కి పంపించాలని చెప్పాము, ఇప్పుడు మేము ఏప్పైనా amendments పెట్టేటట్లయితే ఆ amendments ఏమవుతాయో మీకు తెలుసు, మాకు తెలుసు. సభకంతకు తెలుసు. అటువంటప్పుడు amendments ఏవో పెట్టి formal గా move చేశామనే తత్వం తో పోవాలని మేము అనుకోటం లేదు. ఏప్పైనా కొన్ని మార్పులు చేసి ఇంకా ఎక్కువ ఉపయోగకరంగా ఉండేటట్లు చేయాలనే ఉద్దేశ్యంతోనే Select Committee కి refer చేయాలని సూచించాము. మంత్రిగారు తమ అభిప్రాయాన్ని పునరాలోచించుకొని ఇప్పటికైన మా సూచనను అంగీకరించే ధోరణికి రావాలని నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. బిల్లు చిన్నది కాదు. ఏదో ఒకటి రెండు clause ల బిల్లు అయితే తొందరగా pass చేయడానికి మాకేమి అభ్యంతరం ఉండేది కాదు దీనిలో 32 clause లు ఉన్నాయి. దీనిలో అనేక విషయాలు ఇమిడి ఉన్నాయి. కొన్నికొన్ని clause లలో ఎందుకు ఏ విషయాన్ని ఏర్పాటు చేశారో కూడా తెలియదు. ఒక clause తీసుకుంటే, దానికి భిన్నమైనటువంటి అభిప్రాయం స్ఫురించేటటువంటి clause మరొకటి కూడా ఈ బిల్లులో మనం చూస్తున్నాము. ఈ విధంగా ఉన్నప్పుడు ఎక్కడో బీహారులో ఒక బిల్లు pass అయిపోయింది దానిని మేము copy కొడుతున్నాము, మీరంతా ఆమోదించండి అని చెప్పడము సరైనది కాదని తెలియ జేస్తున్నాను. బీహారులో ఒక Bill pass అయిపోయింది అంటున్నారు. అక్కడ black market చేయడం ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ఎగగొట్టేటటువంటి దానిని ఏ విధంగా అపుదల చేయగలిగారో మంత్రిగారు తమ ఉపన్యాసంలో సూచించారా అంటే అటువంటిదేమి సూచించలేదు. Mica గని నుండి వచ్చేటటువంటి ఆదాయం రోజురోజుకు పడిపోతోందనే విషయం మనకందరకు తెలుసు. Income-tax ఎగగొట్టేటటువంటి పెద్ద మనుష్యులు, sales tax ఎగేసేటటువంటి పెద్దమనుష్యులు royalties కట్టకుండా తప్పించుకొనే వాళ్లు చాలమంది ఉన్నారని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. వాళ్లందరిని అరికట్టాలని కాంగ్రేసు ప్రభుత్వము చెప్పుతూనే ఉన్నది. అందరుకూడా చెప్పుతున్నారు. కాని వాళ్ల వ్యవహారం వాళ్లు సాగిస్తూనే ఉన్నారు. వాళ్లను అరికట్టలేకుండా పోతున్నామనే విషయం మనకు స్పష్టంగా బోధపడుతున్నది అలాంటప్పుడు బీహారులో pass చేశారు కనుక అక్కడ Act అయిపోయింది కనుక ఇక్కడ కూడా దానిని copy కొట్టి అట్లాగే చేయాలనే ధోరణి ఏ మాత్రం సరిగా లేదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. బాధ్యత గల శాసనసభముందు ఉంచినపుడు బాధ్యతతో మనం అన్ని విషయాలు పరిశీలించవలసిన అవసరం ఉన్నది. అనేక తికమకలు ఉన్నటువంటి ఈ వ్యవహారంలో ఏది ఎందువల్ల చేయాలో, ఎందువల్ల చేయకూడదో explain చేయవలసిన అవసరం ఉన్నది. అది ఇంత పెద్ద House లో జరిగేటటువంటి విషయం కాదు. సాధారణంగా దీనియొక్క principles ను సభ్యులంతా అంగీకరించిన తరువాత ఆ విషయాలను ఇంకా బాగు పరచడానికి, మెఱుగు పరచడానికి గల అవకాశాలను చర్చించడానికిగాను Select Committee కి పంపించమని అడుగుతూ ఉంటాము. ఆ ధోరణిలోనే మేము అడిగాము. ఇప్పటికికూడా మా ఉద్దేశ్యము అదే. మంత్రిగారు ఆలోచించి దీనిని Select committee కి పంపించడానికి ఆమోదిస్తారని నేను ఆశిస్తున్నాను.

[*Mr. Deputy Speaker in the Chair*]

ఈ నాటి mica పరిశ్రమ పరిస్థితి ఒడుదుడుకులలో వున్నదని మంత్రిగారె చెప్పారు. ఒక సంవత్సరము బాగా విపరీతంగా వ్యాపారం జరుగుతుంది. ఒక సంవత్సరము జరగదు. విపరీతంగా జరిగినపుడు Mica mine proprietor అంతా లక్షలు, కోట్లు గుంజేస్తారు. విపరీతంగా లేనప్పుడు మాకేమీ డబ్బు లేదు, దివాలా తీసాము అని చెప్పి ప్రభుత్వానికి కట్టవలసిన royalties కూడా ఎగేసి, కార్మికులకు యివ్వవలసిన జతాలు కూడా యివ్వకుండా వాళ్ళను నడి ఏట్లో ముంచి పోతూవుంటారు ఈ పెద్ద మనుష్యులు. నెల్లూరులో ఇది చాలా ప్రధానమైనటువంటి పరిశ్రమ నెల్లూరులోనే కాదుమన ఆంధ్రదేశములోనే ఇది చాలా ప్రధానమైనటువంటి ప్రరిశ్రమ దీనిని అభివృద్ధి చేయాలనేటటువంటి అవసరం చాలా వున్నది. దాదాపు 100కి 80 వంతులు మన ఆంధ్రదేశంలోనే తయారవుతున్నది. ప్రపంచం మొత్తం మీద ఇండియా monopoly అంతా ఈ State లోనే ఉన్నది. అటువంటప్పుడు ఇది ఎందువల్ల ఒడుదుడుకులలో ఉంటున్నదో నాకు తెలియకుండా ఉన్నది ఇది చాలా strategic material అని అందరికి తెలుసు. అన్ని దేశాలకు అవసరమై వుండగా మనయొక్క మైకా ఎందువల్ల release కావడంలేదో మంత్రిగారు ఏవిధమైనటువంటి explanation చెప్పలేదు. విదేశస్తులలో ముఖ్యంగా అమెరికా, ఇంగ్లండులలో ఈ వ్యాపారం ఎక్కువగా జరగడానికి మనం ప్రయత్నం చేయడం, వారికి అవసరం వున్నప్పుడు తీసుకొని అవసరం వున్నప్పటికీ ధరలు పడగొట్టటానికి వారు మన దగ్గర కొనకుండా ఉండటం ఇవన్నీ జరుగుతున్నాయి. ముఖ్యంగా మైకాకు మార్కెటును చూడాలని ఎక్కువ విడుదల అయ్యేందుకు గాను ఏ ఏదేశాలవారు కొంటారో పరిశీలన చేయమని మనం కేంద్ర ప్రభుత్వాన్ని కోరవలసిన అవసరం ఉన్నది. వ్యాపారం విపరీతంగా ఉన్నప్పుడు 2 లక్షల మందికి mica పరిశ్రమలోనే పని చూపిస్తారు, 30 వేలమంది గనులలో పనిచేస్తూ ఉంటారు. 20 వేల మంది ప్రక్క ప్రక్క వుండేటటువంటి ఫ్యాక్టరీలలో పనిచేస్తూ వుంటారు. లక్షా 50 వేల మంది mica ను ఇళ్ళకు తీసుకుపోయి split చేసి జీవనభృతి గడుపుకొనేటటువంటి వాళ్ళుకూడా వున్నారు. ఈనాడు వాళ్ళ పరిస్థితి చాల అధ్వాన్నంగా ఉన్నది. డబ్బు ఎక్కువ వచ్చినప్పుడు పెద్ద షాహుకార్లు, పెద్దపెద్ద వ్యాపారస్తులు వాళ్ళకు బోనసులు అయినా ఇస్తారా అంటే లేదు. డబ్బు వచ్చినప్పుడు ఇచ్చేది రూపాయి కూలే. డబ్బు లేనపుడు "మాదగ్గర డబ్బులేదు ఈ ఏడాది దివాళాతీసామని" వ్యాపారము మూసేసి వాళ్ళందరిని విడిచిపెట్టి పోవడం కూడా మనంచూస్తూనే ఉన్నాం. ఇందాకా మౌలానా సాహెబ్ గారు చెప్పారు, అక్కడ ఉన్నటువంటి కార్మికులు క్షయవ్యాధిలోను, తిలికాసిస్ వ్యాధిలోను బాధపడుతున్నారని. ఈ విషయం క్రిందట తడవ ప్రశ్నోత్తరాల సమయంలో కూడా వచ్చింది. కాబట్టి ఇవన్నీ ఏ విధంగా బాగు చేయాలనే విషయాన్ని కూడా ఆలోచించాల్సి ఉన్నది. సాధారణంగా మన శాసనసభలో మైకా కార్మికుల గురించి గాని మైకా పరిశ్రమ గురించిగాని చర్చించి మన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి అవకాశమే చాల అరుదుగా దొరుకుతూ ఉంటుంది. అవకాశం దొరికినప్పుడు అందరి అభిప్రాయాలు తెలుసుకొని వాటికిగల పరిష్కార మార్గాలను కూడా ఆలోచించుకోవాలి. Labour యొక్క conditions చాల అధ్వాన్నమైన పరిస్థితిలో ఉన్నాయని Labour Minister

గారు దృష్టిలో ఉంచుకొని వాటినిబాగుపరచడానికి కూడా ఆలోచించాలి. ప్రస్తుతం ఈ బిల్లుకు సంబంధించినంతవరకు దీనిలో Miner's licence అని digger's permit అని proprietor certificate అని పెట్టారు. proprietor 'cerificate కు 300 రూపాయలు కట్టాలి. Miner's licence కు 300 వందలు రూపాయలుకట్టాలని పెట్టినను digger's permit కు మాత్రము ఎవరైన చిన్న చిన్న instruments తో త్రవ్వుకొనేట్లయితే వాళ్ళకు రూపాయితో సరిపోతుంది అన్నారు. ఇది misuse చేయడానికి అవకాశం వున్నదని చెప్తున్నారు. చిన్న చిన్న వాళ్ళకు చక్కటి అవకాశాలు కల్పించ వలసినదే కాని misuse చేసేటటువంటి అవకాశాన్నివారికి యివ్వకూడదని కూడా నేను మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను.

అంతేకాకుండా ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపించవలసినదనే వాదనను బలపరుస్తూ చెప్పాలంటే ఈ బిల్లులో ఒక క్లాజు చదువుతాను. ఇదిఎంత అస్పష్టంగా, అవకతవకగా ఉన్నదో తెలుస్తుంది.

"Prohibition of, possess and trading in mica without licence, proprietors certificate or digger's permit.

Nothing in sub-section (1) shall apply to:

(*a*)The possession, sale or purchase of manufactured mica."

వీటన్నింటికీ explanation అవసరం ఉన్నది. ఈ బిల్లును తీసికొనివచ్చినది technical experts. కాబట్టి వారికి ఈ బిల్లులోఉండే లోతుపాతులన్నా తెలిసియుంటే తెలిసి యుండవచ్చు. కాని దీనిని చూచుటతోడనే మనకు తప్పేదేమిటి ? దీంట్లో వైరుధ్యం అగుపడుతున్నదా, లేదా అనేది చూడాలి. ఇంతపెద్ద సభలో కూర్చొని ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకోడానికి వీలుంటుందాయని అడుగుతున్నాను. అంతేకాదు. Proprietor కు certificate అన్నారు. ఒక్కొక్క proprietor కు 300 రూపాయలు పెట్టారు. ఒక్కొక్కనికి 100, 200, 300 ఎకరాలు ఉంటుంది అనుకోండి. ఆ ప్రొప్రయిటరు ప్రభుత్వానికి కట్టేది 300 రూపాయలు మాత్రమే. Royalty అంతా కేంద్ర ప్రభుత్వానికి పోతుందనుకొంటాను. మన రాష్ట్ర ప్రభుత్వానికి కూడా royalty వస్తుందేమో. వచ్చినప్పటికీ 80 లక్షలు రూపాయలు మాత్రం వస్తుంది. Mining లో వచ్చే royalty మనం ఎక్కువగా సంపాదించడానికి వీలున్నప్పటికీ కూడా కేంద్ర ప్రభుత్వం యొక్క విధానం వల్ల మనం సంపాదించుకోలేక పోతున్నాము. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వంవారి కాలంలో వారంతా తెల్లదొరలవ్వడంవల్ల, విదేశస్థులు ఎక్కువగా వ్యాపారస్థులు కావడంవల్ల వారి సదుపాయంకోసం రూపాయి, అర్ధరూపాయి, కాని, దమ్మిడీ royalty పెట్టిపోయారు. ఈనాడు కూడా ఆ పరిస్థితి అదేవిధంగా ఉన్నట్లయితే మన రాష్ట్ర ప్రభుత్వానికి ఏవిధంగా ఎక్కువ ఆదాయం వస్తుంది ? నాకు ఈ విషయం బాగాతెలుసు. నా నియోజక వర్గం దగ్గర జగ్గయ్యపేటలో కాకిరాయి వ్యాపారం సాగుతున్నది. ఒక్కొక్కరు లక్షలు, కోట్లు

సంపాదించుకోడానికి తయారవుతున్నారు. వాళ్లు చెల్లించే royalty చాలా తక్కువ. ఒక్కొక్క టన్నుకు minimum 3 రూపాయలకంటె ఎక్కువ చెల్లించడం లేదు. Royalty చెల్లిస్తున్నారు. దానిని ఇంకా ఎక్కువ చేయాలని" మన ఆర్థిక మంత్రిగారికి మాత్రమేకాక కేంద్రంలో ఆర్థిక మంత్రిగారయిన శ్రీ టి. టి. కృష్ణమాచారిగారికి కూడా మేము సూచనలు చేశాము. నాకుమాత్రం చెప్పినది ఏమిటి? దానివల్ల నష్టం వస్తుందని మాత్రం చెప్పారుకాని స్పష్టమైన సమాధానమేమీ చెప్పలేదు. మీ ప్రభుత్వానికి అధికార మిస్తామనిగాని, లేక rules ను మారుస్తామనిగాని లేక ఆదాయాన్ని ఇంకా ఎక్కువ చేసుకోడానికి అవకాశాలు కల్పిస్తామనిగాని చెప్పారా అంటే ఏమీ చెప్పలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మన ఆర్థిక మంత్రిగారికి ఆ అధికారంలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధికారం సంపాదించుకోదలచుకుంటే వారు ఏమైనా చేయగలరు.

శ్రీ కె. వెంకటరావు :—అట్లా చేయడం చేతకాదు. కాని వెంకటేశ్వర్లగారు చెప్పినట్లుగా చేయడానికి నాకు శక్తి లేదు. అది నేను ఒప్పుకుంటాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఇప్పుడు mines ను licence కు తీసుకొన్నప్పుడు ఒక్క proprietor కు 300 రూపాయలు పెట్టారు. అతనికి 200, 300, 1000 ఎకరాలు ఉన్నప్పటికి కూడా ఒక్క పట్టా ఉన్నట్లయితే 300 రూ. అంటున్నారు. అది ఎట్లా సబబు? ఆ basis ప్రకారం చేయడానికి ఒక్క proprietor నే ఎందుకు తీసుకోవాలి?

ఎకరానికి ఇంతయనో, టన్నుకు ఇంతయనో ఎందువల్ల fix చేయకూడదు? ఇటువంటి సమస్యలు ఎన్నోవున్నాయి. బీహార్‌లో పెట్టవచ్చు, బెంగాల్‌లో పెట్టవచ్చు, ఎక్కడైనా పెట్టవచ్చు వీటన్నింటికి సమాధానం లేకుండా proprietor కు రూ. 300 Licence fee చేశాము, కాబట్టి దానిని అంతా ఆమోదించాలంటే నేను ఎందుకు ఆమోదించాలి? మనప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వచ్చేటట్లు ఎందువల్ల ప్రయత్నం చేయకూడదు. కాని ఈ basis ను మాత్రం మార్చవలసి యున్నదనినేను అనుకొంటున్నాను. తరువాత దీంట్లో ఎవరైనా దుర్వినియోగం చేసేటట్లయితే వారికి 500 రూపాయలు జుల్మానా వేస్తారని చెప్పారు. దుర్వినియోగం చేయడంవల్ల కొన్ని లక్షల రూపాయలు ఆదాయం వచ్చేటప్పుడు 500 రూపాయలు మాత్రమే కాదు, 1000 రూపాయలువిధించినా pocket నుంచి తీసి ఇస్తాడు. కాబట్టి ఇందులో 5 వందల రూపాయలు జుల్మానాయని ఘనంగా పెట్టినా రంటే నాకుమాత్రం చాలా ఆశ్చర్యంగానే వున్నది. దుర్వినియోగం చేస్తే licence అట్లానే వుంటుంది. లేకపోతే cancel చేస్తాడు. మళ్ళా ఇంకొకరి పేరు పెడతాడు. proprietor గా వస్తాడు. మళ్ళా licence తీసుకొంటారు. ఏమీ కష్టంలేదు. అయితే ఇప్పుడు దుర్వినియోగం చేయడానికి చాల అవకాశాలు కల్పిస్తున్నాము. దానిని 500 రూపాయల జుల్మానాతో ఎందువల్ల పోగొట్టాలి. గ్రుక్కెడు కల్లు త్రాగితే తీసుకు వచ్చి 2, 3, 4, 5 నెలలు జైలులో పడేస్తున్నారు, అటువంటప్పుడు

ప్రభుత్వానికినష్టం తీసుకువచ్చే వారికి 500 రూపాయలు మాత్రమే జుల్మానా వేయటం ఏ విధంగా సబబుగా వుంటుందో నాకు అర్థం కావడం లేదు. వారికి జైలు శిక్షను ఎందుకు propose చేయలేదు? ఒక విషయం అందరకూ జ్ఞాపకం వుండే వుంటుంది. ఆంధ్ర అసెంబ్లీలో Sales Tax Bill కు amendment తెచ్చేటప్పుడు ఎగగొట్టేవారందరినీ వారి accounts నూసరించేయ డానికి అభ్యంతరాలు కలుగ జేసినట్లయితే వారికి జైలుశిక్ష విధించాలనే amendment ను అనేక మంది కాంగ్రెసు మిత్రులు వ్యతిరేకించినప్పటికీ కూడా మనం pass చేశాము కాని ఇక్కడ 500 రూపాయలు జుల్మానాతోనే ఎందువల్ల సరిపెడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఇవన్నీ ఆలోచించినప్పుడు ఈ బిల్లులో చేయవలసిన సవరణలు చాలా వున్నాయని నేను అనుకొంటాను. కాబట్టి దానినిఇంకా తీవ్రంగా పరిశీలించవలసిన అవసరంవున్నదని మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. దానిని క్లాజువారిగా చర్చించినప్పటికీ కూడా ఈ బిల్లునూ Select Committee కి పంపడం మంచిదనుకొంటాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—క్లాజువారీ చర్చచేయవచ్చు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అయితే ఇప్పుడు దానిని Select Committee కు ఎందువల్ల పంపించాలో నేను నచ్చచెప్పవలసిన అవసరం వచ్చింది. క్లాజులలో ఉండే defects అన్నీ point out చేస్తే ఒకవేళ అంగీకరిస్తారేమో అనే మా ఆశ. అయినప్పటికీ కూడా 32 క్లాజులు కలిగినట్టి పెద్దబిల్లును ఈ విధంగా తీసుకు వచ్చి మనముందు పెట్టి, ఇంత పెద్ద House లో కూర్చొని pass చేయమని కోరడం సబబు గాదని మనవి చేస్తున్నాను.

దీనిలోని principles ను accept చేశామని చెబుతున్నాను. ప్రభుత్వానికి ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చేటట్లు తోడ్పడడానికి సిద్ధంగా ఉన్నామని చెబుతున్నాను. ఇంకా ఎక్కువ కట్టు దిట్టాలతో తెచ్చి దానిద్వారా ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం సంపాదించడానికి అన్ని విధాలా తోడ్పడతామని ఆర్థిక మంత్రిగారికీ, పరిశ్రమల మంత్రిగారికి కూడా హామీ ఇస్తున్నాను. Select Committee కు పంపించాలని కోరడం ఏదో కాలయాపన చేసేందుకుకాదు. కావలసివస్తే 2 రోజులనో, 3 రోజులనో ఒక time fix చేసుకొని ఆ limit లోపుగానే మనం Select Committee Business అంతాకూడా పూర్తిచేసు కోడానికి వీలుంటుంది. అంతేకాకుండా ఇంకో విషయం కూడా గుర్తుంచుకోవాలి. 32 క్లాజులగల పెద్ద బిల్లును తీసు కొనివచ్చి Select Committee కి పంపించకుండానే వివిధ పార్టీల నాయకులు, దానిని క్షుణ్ణంగా పరిశీలించకుండానే క్లాజువారీగా చర్చించకుండానే వెంటనే pass చేయాలనడం మంచి సంప్రదాయం కాదని మాత్రం నేను విజ్ఞప్తి చేస్తు న్నాను. ఏ బిల్లు అయినా సరే—కొన్ని simple bills ఉన్నాయి. verbal amendments 1 క్లాజు బిల్లు, 2 క్లాజుల బిల్లులు వచ్చినప్పుడు వెంటనే pass చేయుమంటే అర్థం ఉంటుంది. pass చేయడానికి కూడా వీలుంటుంది. అట్లా కాకుండా 32 క్లాజుల బిల్లును తీసుకువచ్చి వెంటనే pass చేయమని కోరడం సరి కాదని విజ్ఞప్తి చేస్తున్నాను. కాబట్టి దీనిని తప్పకుండా Select Committee కు పంపిం

చాలనే ప్రతిపక్షంయొక్క ప్రతిపాదనను—ఏదో ప్రతిపక్షం చెప్పిందనే ధోరణిలో కాకుండా ప్రతి పక్షంవారు కూడా దీనిని బాగు చేద్దామనే ఉద్దేశంతో ఉన్నారు. కాబట్టి దానిని గుర్తించి, ఆమోదించాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ బసవ మానయ్య (అందోలు) :—అధ్యక్షా, అభ్రకం పన్ను విషయంలో licence ఉండాలనేది మంత్రిగారి ఉద్దేశమైనట్లు ఈ బిల్లు ద్వారా తెలుస్తున్నది. Licence వుంటేనే ఇది start చేస్తారని తెలుసు. దానిని గురించి రాయల్టీ కేంద్ర ప్రభుత్వానికి తక్కువగా డబ్బు రాదనేది మంత్రిగారి అభిప్రాయం. Black Market చేసే విషయంలో stock వ్రాసేటప్పుడు తక్కువ వ్రాస్తారు. Licence ఉంటే వ్రాతసరిగా వ్రాస్తారని మంత్రిగారి ఉద్దేశ్యం. కాని black market జరుగుతున్నదని రూమర్‌గా మాత్రమే చెబుతున్నారు. కాని అది ఏ విధంగా జరిగింది, ఎట్లా జరిగింది ఏమి enquiry జరిగింది అనేది చెప్పలేదు. ప్రభుత్వం బాధ్యతలో ఒక బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టాలి.

ఏ విధంగా జరుగుతున్నదీ, ఎంతనష్టం వస్తున్నదీ, ప్రభుత్వానికి ఎంత ఆదాయం తక్కువ వచ్చినదీ, ఎన్ని మణుగుల అభ్రకంపేరే black market గా పోబడుతున్నదీ ఆ అంకెలన్నీ చూపించి నట్లయితే సరిగా తెలుస్తుంది. ఈ బిల్లును కాంగ్రెసుపార్టీ సమావేశాలలో చర్చించ కుండగనే బిల్లురూపంలో శాసనసభముందుకు తీసుకువచ్చారని మౌలానా సాహెబ్‌గారు అన్నారు.

శ్రీ కె. వెంకటరావు :—On a point of order, Sir, అసలు ఇప్పుడు కాంగ్రెసున్న గురించి చెప్పవలసిన అవసరంలేదు. ఇప్పుడు చెప్పినది సంగతమైన విషయంకాదు. ఆంధ్రలో ఉండగా నేను ఆ subject కు incharge గా ఉన్నాను. అసలు ఈ బిల్లు ఆంధ్రలో ఉండగా frame అయ్యి ఆంధ్రప్రదేశ్ Cabinet లో approve అయ్యి, ఇప్పుడు publish అయినది. మాపార్టీ మీటింగులో ఇదివరకే pass అయినది, (సభ్యులకు ఆ information కావలసివస్తే) అని చెబుతున్నాను. కనుక ఆ విషయాన్ని గురించి ఇప్పుడు వారు చెప్పనక్కర లేదు.

శ్రీ బసవ మానయ్య :—గౌ|| మౌలానాగారు చెప్పిన విషయాలు ప్రభుత్వానికి జ్ఞప్తికి తేవడం తప్ప అక్కడ జరిగిన సంగతి నాకు తెలియదు. ఈ బిల్లు నా చేతికి వచ్చి గంటకూడా కాలేదు. అసలు ఈ బిల్లు విషయం కూడా నాకు తెలియదు. ఇతర సభ్యులు చెప్పిన విషయాలపై నేనొక అభిప్రాయం ఏర్పరచుకొని కొన్ని విషయాలు చెప్పదలచినాను. వ్యాపారస్తులకు న్నికోట్ల రూపాయల లాభం ఉంటుందని కొందరు సభ్యులు చెప్పినారు. అయితే licence పెట్టినంతమాత్రాన ఈ black market ద్వారా సంపాదించే కోట్ల రూపాయల ఆదాయము ఆగి ప్రభుత్వానికి పన్ను వస్తుందా? అట్లా ఎప్పుడూ రాదు.

ఎప్పుడైతే ఈబిల్లు వస్తుందో అప్పుడే దానికి విరుగుడు కొందరు lawyers, black marketeers ఆలోచనచేసి తయారు చేస్తుంటారు. ఎట్లా చేయాలి? ఎట్లా కలుపు కోవాలి? ఎట్లా accounts రాయకూడదు, ఎట్లా దాచిపెట్టాలి, ఎట్లా పంపించాలి,

ఎవరినుంచి చెయ్యి కలుపుకోవాలి, ఇవన్నీ వాళ్ళు ఆలోచిస్తూ ఉంటారు. ముఖ్యముగా ఆదాయము అంతా ప్రభుత్వానికి రావాలి. అక్కడ బీదలు, కూలీలు ఎవరు అయితే ఉన్నారో వారికి సౌకర్యాలు కావాలి.

అభ్రకము గనులలో పనిచేసేవారికి కొన్ని రోగాలు వస్తున్నాయని వారు చెప్పారు. అవి తక్కువ కావాలి. అయితే అన్ని రోగాలు పోవాలంటే ఈ పరిశ్రమను జాతీయం చేయడము చాలా యోగ్యముగా ఉంటుంది. ఇపుడు వారిమీద licence fees విధిస్తున్నారన్నారు. ఇందువల్ల వచ్చే ఆదాయము అక్కడవుండే సిబ్బందికి జీతభత్యాలకు సరిపోతుందని అన్నారు. అయితే మరొక చిక్కు ఉంది. పన్నులే భారము అంటూంటే ఈ లైసెన్సు ఫీజులు వేసికూడ ప్రభుత్వానికి లాభములేక స్టాఫ్ ఖర్చులకే సరిపోయినట్లయితే అదికూడా ఆర్థికముగా లాభించదు. ఏదో licence fee ఒకటి కొత్తగా వేశారు అని ఎత్తిపొడవడానికి ప్రభుత్వమును అనడానికి కొంత మందికి అనవసరముగా ఇది కారణమవుతుంది. ఇటు కూలీలకు లాభాలు కావాలి. కొందరు లక్షల ఆదాయము సంపాదిస్తున్నారు అంటున్నారు. కొందరు కోట్ల రూపాయలు ఆదాయము గడిస్తున్నారంటున్నారు. వారు black market చేస్తున్నారని చెపుతున్నారు. అయితే black market ఆగాలి. దీనివల్ల వచ్చేలాభము పూర్తిగా ప్రభుత్వానికి చెందాలి. కూలీలకు సౌకర్యములు ఉండాలంటే ఈ అభ్రకము తీయడము, పంపడము అనేదంతా జాతీయము చేసినట్లయితే ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి అటు కేంద్ర ప్రభుత్వానికి సౌకర్యముగా ఉంటుంది.

రెండవ విషయము, ఈ బిల్లులో మార్పులు చేయాలి అనేటటువంటిది 500, రూపాయలు జుల్మానా వెయ్యాలంటే, లేక 1000 రూపాయలు వెయ్యాలంటే, అది చూసుకునే black market చేస్తారు. 500 రూపాయలుజుల్మానా అంటే దానికి తగినట్లుగా ఎక్కువ ధరకు అమ్మే ప్రయత్నము చేస్తారు. 1,000 రూపాయలు జుల్మానా అంటే 1,500 లాభము వచ్చేటట్లు చూస్తారు. అక్కడ business point of view ను బట్టి black market జరుగుతుంది. వాళ్ళు దానిని ఆ లెక్కలలో వేసి జమా ఖర్చులు కట్టుకొంటారు. అదేమంత ప్రాముఖ్యంకాదు. జుల్మానా 10 రూపాయలు ఉన్నా, లేక 1000 రూపాయలు ఉన్నా, నూరు ఉన్నా, అక్కడ గౌరవము కాని జుల్మానాకాదు. అవినీతి అనుకొన్న టువంటి వ్యక్తి ఒక అణాకు కూడా అంతే అగౌరవమనుకొంటాడు, ఒక 1000 రూపాయలున్నా అంతే అగౌరవమనుకొంటాడు. నైతికముగా తప్పు చేయకూడదు అనేభావన రావాలి, లేదా ఈ పరిశ్రమను జాతీయము చేయడముతప్ప మరొక మార్గములేదు. లేకపోతే ఈ అవగుణాలన్నీ కూడా ఉంటాయని నేను అభిప్రాయ పడుతున్నాను.

ఈ బిల్లుకు వుండే ప్రాముఖ్యత గౌరవనీయ మంత్రిగారు, యితర సభ్యులు చాలా సమయము వరకు చెప్పారు. విపులముగా చర్చించడమే బిల్లు యొక్క విశేషత్వమని తెలుస్తున్నది. మరి యీ బిల్లును ఆమోదించిన తరువాత దాని యొక్క లాభనష్టాలు, ఆయాప్రాంతాల్లో వుండే ప్రజలకు కలుగుతుందని అక్కడి సభ్యులందరు చెబుతున్నారు. మరి ఇటువంటి ముఖ్యమైన సమస్యలను చర్చించేటప్పుడు అధికసంఖ్యకు సభ్యులు ఇక్కడ వుండివున్నట్లయితే దాని యొక్క లాభ నష్టాలు ఆలోచించడానికి మంచిదిగా వుంటుంది. ఇందులోని లాభనష్టాలు ఆయాప్రాంతాలకొ

సంబంధించినటువంటి వాళ్ళు అందరు కూడా వుండి గాఢముగా, విశాలముగా, దీర్ఘముగా ఆలోచించితే బాగుంటుందని నేను అధ్యక్షులవారి ద్వారా ప్రార్థిస్తున్నాను.

*శ్రీ బి. శంకరయ్య.—అధ్యక్షా, ప్రభుత్వానికి చెల్లించవలసిన రాయల్టీ చెల్లించకుండా అమ్మేటటువంటి దొంగ మైకాను అరికట్టి, ప్రభుత్వము దానివల్ల వచ్చేటటువంటి ఆదాయమ్ము సంపాదించడానికిగాను తీసుకొనివచ్చిన బిల్లును పూర్తిగా బలపరుస్తున్నాము.

అయితే ముఖ్యముగా మన రాష్ట్రములో కల్లా నెల్లూరు జిల్లాలోనే ఎక్కువగా మైకా గనులువున్నాయి. అయితే ఇపుడు ఏ విధముగా ప్రభుత్వానికి ఆదాయం రాకుండా పోతోందో, అది మనము రాబట్టాలంటే ఇంక యేయే చర్యలు తీసుకోవాలో అవి అన్ని సమగ్రముగా, చర్చించి దానికి తగినటువంటి బిల్లు తీసుకొనివచ్చినపుడే ప్రభుత్వంవారు తగినంత ఆదాయము సంపాదించగలరు. ఇపుడు మైకావల్ల, లక్షలే కాదు, కోట్లు ఆదాయమును మించి సంపాదించిన వాళ్ళువున్నారు నెల్లూరు జిల్లాలో. మైకాను powder చేసి అమ్మేటటువంటిది యితర దేశాల్లో జరుగుతోంది. అక్కడ మైకా ఉత్పత్తిచేసే కేంద్రములోనే తగినంత పని లేకుండా పోతోంది. సంపాదించినటువంటి వాళ్ళు యీ విధముగా సంపాదించారు. ఇపుడు కేంద్ర ప్రభుత్వము పొగాకు మీద పన్నులు విధిస్తుంది. ఇంకా బొగ్గు మొదలగువాటి మీద కూడా పన్నులు విధిస్తోంది. కాని మైకా విషయములో ఇపుడు వేసే రాయల్టీ యే విధముగా వేస్తు న్నారు. ఏ చట్టప్రకారమయినా, అది రాష్ట్రప్రభుత్వ చట్టమయినా లేక కేంద్రప్రభుత్వ చట్ట మయినా ఇపుడు కూడా licence వుంది. లైసెన్సు వున్నప్పటికి కూడా ఎక్కువ మైకా రాయల్టీ చెల్లించకుండా అమ్ముతున్నారు. అందువల్ల లైసెన్సు పెట్టినంత మాత్రాన లాభంలేదు. ఈ పరిశ్రమలో ఇదివరకు లక్షలమంది కార్మికులు పని చేసేవారు. అంతపెద్ద పరిశ్రమగా వున్నటువంటి పరిశ్రమలో ఈరోజున 10 వేల మంది పనిచేసే పరిస్థితి వచ్చింది. కాని పెద్దపెద్ద వ్యాపారస్థులకు, గనులు కలిగినవారికి ఈరోజున ఆదా యము తగ్గిందా అంటే తగ్గటములేదు. ఇక్కడ వచ్చిన ఆదాయము పరిశ్రమ మీదనే పెచ్చిస్తున్నారా అంటే ఆ విధముగా కూడా చెయ్యటములేదు. అక్కడ వ్యాపారం చేసేటటువంటి వాళ్ళు 60, 70 లక్షల రూపాయలు సంపాదించి Mysore State లోను ఇతర చోట్ల పెట్టుబడి పెట్టుచున్నారు.

శ్రీ వి. బి. రాజు.—ఈ బిల్లు licence కొరకు, దీనికి లేబరుకుగాని, వ్యాపా రానికిగాని, ఏమీ సంబంధములేదు. గౌరవనీయ సభ్యులు ఆ విషయమును గురించి మాట్లాడితే బాగుంటుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్.—ఇవి అన్నీ Select Committee లో చూసుకో వచ్చును.

శ్రీ వి. బి. రాజు.—ఈ బిల్లులో దానికి అవకాశమేలేదు. ఈ బిల్లుయొక్క object అదీ కానేకాదు.

శ్రీ కె. వెంకటరావు.— Scope of the Bill కు మించి Select Committee లో కొత్త భావాలను తీసుకొనరాదు. ఇపుడు licence 6 రూపాయలు పుచ్చుకోడానికి బదులు 8 రూపాయలు పుచ్చుకోమని చెప్పవచ్చును. 500 రూపాయల బదులు 1,000 రూపాయలు జుర్మానా వేయవచ్చును అని చెప్పవచ్చు. అసలు మైకా వ్యాపారం జాతీయం చేయాలా? లేక దానిలో black market ను prevent చేయాలా, labour conditions ఏవి improve చేయాలి అనే విషయము Scope of the Bill లో ఎప్పటికిరాదు అనే విషయం గుర్తించమని మనవిచేస్తున్నాను. అయినా కొంత చర్చను తగ్గించడానికి యీ నేను విషయము చెప్పదలుచుకొన్నాను. ఇపుడు mining కు సంబంధించిన Rules గాని, Acts గాని Government of India చేతుల్లోవుంది. వారు ఈ మధ్యనే కొన్ని amend చేశారు. కొన్ని నిర్ణయాలు తీసుకొన్నారు. ఇపుడు నేను ఒక ఉదాహరణ చెపుతాను. జగ్గయ్యపేట నుంచి కాకిరాయి అనే iron ore ఎగుమతి అవుతోంది. దానికి గవర్నమెంటు వారికి రాయల్టీ టన్నుకు 1 రూపాయి ఇస్తున్నారు. Market లో వాళ్లకు 10 రూపాయలు లాభము వస్తోందని తెలుసు. కాని వాళ్లకు ఇవ్వకుండా ఆపుచేస్తే 5 రూపాయల మీకు ఇస్తాము అని గవర్నమెంటుకు చెప్పి కూడా కొంతమంది offer చేశారు. 5 రూపాయలు ఇస్తామంటే పుచ్చుకొనే హక్కు మనకులేదు. Rules ప్రకారము Government of India తో దీనిని గురించి చాలా వ్యవహారము చేశాము. డబ్బు కావాలి. ఇప్పుడు unbalanced Budget లో 1 రూపాయిగాని 20 రూపాయలుగాని మన చేతులోకి వస్తేసంతోషిస్తాము. దానిలో ప్రభుత్వానికి ఇంకో అభిప్రాయములేదు. కాని 5 రూపాయలు తెచ్చుకొనే పరిస్థితి ఏర్పాటుచేసుకోవాలన్నట్లయితే నేను సభవారికి మనవిచేయదలచుకొన్నది ఏమంటే మైకా అవనివ్వండి, ఇనుము అవనివ్వండి, సిమెంటు రాయి అవనివ్వండి, ఆంధ్రదేశములో దొరికే మాంగనీసు వగైరా ఖనిజాలు అవనివ్వండి. వాటి మీద dead rent రాయల్టీ ఒక్కటే కాకుండా ఇంకా ఎక్కువ డబ్బు సంపాదించుకావాలన్నట్లయితే దీనిని మార్చేటటువంటి పరిస్థితి మాకు ఒక్కటే గోచరించింది. అదే State trading దాన్ని గురించి ప్రభుత్వము ఆలోచిస్తోంది. దానిని గురించి కొన్ని చర్చలు రెండు, మూడు రోజులలో మనూభాషాగారు వచ్చినప్పుడు చేయవలసి ఉన్నది ఈ సభ వారి దగ్గరకు రాక తప్పదు. మనకు ఏవిధముగా హక్కుకలుగచేసుకోవలెనో ఆ విధముగా చేస్తాము. ఆ విషయమును గురించి మేము నిర్ణయించేటపుడు ఆ aspect మీ ముందుకువచ్చినపుడు ఆ భాగాలన్నీ చర్చించుకోవచ్చును. డబ్బు కావాలి. డబ్బు సంపాదించుకొనే మార్గాలు వున్నాయి. దీనికి దానికి సంబంధమువుంది. కాని మైకా ఎవరైన smuggle చేస్తూంటే రావూరు దగ్గర నుంచి గూడూరువరకు prosecution పెట్టి, conviction తెచ్చుకొనే హక్కు ఇదివరకు లేదని కోర్టు చెప్పడమువల్ల అటువంటి హక్కు సంపాదించుకొని, కొంత దీన్ని అదుపులో పెట్టుకోవాలని చాలా క్లవ్తమైనట్టు వంటి ఉద్దేశ్యములో యీ బిల్లు తమ ముందుకు తీసుకురాబడింది. కాని nationalise చేయాలా, State trading చేయాలా, రాయల్టీగానా, dead rent గానా, ఎలా మార్చుకోవాలి, rules ఎలా మార్చాలి, అనే విషయములు వేరే సమ

యములో చర్చించుకోవడానికి అవకాశము వుంటుంది. కాని వాటిని దినికి ముడిపెట్టి యీ బిల్లును ఆలస్యముచేయవలసిన ఆవశ్యకత ప్రస్తుతంలేదని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.—ఈ బిల్లును ఎవరో ఆలస్యం చేస్తున్నారని అంటున్నారు. ఎవరైనా ఆలస్యంచేసివుంటే అది ప్రభుత్వం వారే అని చెప్పవలసియున్నది. బిల్లు త్వరగా పాస్ అవాలనే ఉద్దేశ్యంతోనే సెలక్టు కమిటీలో పెడితే బాగుంటుందని మేము అంటున్నాము.

శ్రీ కె. వెంకటరావు.—తొందర లేదు. ఆలోచిస్తూఉండండి, బిల్లు పాసవుతూంది.

*శ్రీ బి. శంకరయ్య.—నాకు సంబంధించినంతవరకు ఈ బిల్లును ఆలస్యం చేయాలనిలేదు. ఎంతో కాలంగా ఈ విషయాలన్నీ అనేక పర్యాయాలు మేము తెలియజేశాము. నెల్లూర్ల జిల్లాలోనే ఒక్క మైకా పరిశ్రమనుంచి ఎంతో ఆదాయం ప్రభుత్వానికి వచ్చే అవకాశం ఉన్నప్పుడు ప్రతి చిన్న సమస్యకు కూడా డబ్బులేదని చెప్పే ప్రభుత్వం ఎందువల్ల ఈ దొంగ మైకా వ్యాపారాన్ని అరికట్టకూడదు; ఎందువల్ల తగినంత ఆదాయాన్ని రాబట్టుకోకూడదు అని అనేక పర్యాయాలు ప్రశ్నించియున్నాము. ఈ బిల్లును ఇప్పటికైనా తీసుకువచ్చినందుకు మేము హార్షిస్తున్నాము. ఆలస్యం చేయాలని మాకు లేనేలేదు. ఆదాయం ఏవిధంగా వస్తుంది? ఇపుడు ఒక పద్ధతి యున్నది. పర్మిట్లు ఇస్తున్నారు. ఉత్పత్తి అయిన మైకాలో ఏ నాలుగవ భాగమో అయిదవ భాగమో చూపించి తక్కినది దొంగ మార్కెటులో అమ్ముతున్నారు. దీని వల్ల ప్రస్తుతం మధ్యరకం వ్యాపారస్థులు చిన్న వ్యాపారస్థులు వ్యాపారమే చేయలేక దివాళా స్థితిలో ఉన్నారు. ఎవరో పొన్నలూరి రాఘవరెడ్డి వంటి లక్షాధికారులు తప్ప మైకాను తీసి ఎగుమతి చేసే స్థితిలో సామాన్యులెవరూలేరు. ఏ విధంగా చేస్తే తక్కిన వ్యాపారస్థులందరు రంగంలోనికి వచ్చి వ్యాపారం చేయడానికి అవకాశం ఉంటుంది? మైకానుంచి లక్షలు ఆదాయం వచ్చే ప్లాట్లు ప్రభుత్వ ఆధీనంలో ఎక్కువ ఉన్నాయి. వాటిమీద లక్షలు ఆదాయం వస్తుంది. ఖర్చులుపోను రోజుకు 4, 5, 10 వేలు రూపాయిలు ఆదాయం వచ్చే గనులున్నాయి. ఇంత ఆదాయం రోజుకు వచ్చే అవకాశం ఉంటే సంవత్సరానికి 300, 500 రూపాయిలు తీసుకుని లైసెన్సు ఇస్తున్నారు. దీనివల్ల ఎంత ఆదాయం వస్తుంది? రాయల్టీలను సక్రమంగా రాబట్టే ప్రభుత్వ ఆదాయాన్ని వృద్ధిచేయాలనే అభిప్రాయంతో ఈ విషయాలన్నీ చర్చించడానికి వీలుగా సెలక్టు కమిటీని వేయాలని చెప్పుతున్నాము. అదే ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వమువారు ఒక గనిని తీసుకుని నడుపుతున్నారు. వారి అనుభవం ఏమిటి? ప్రభుత్వ స్వాధీనంలో ఉండే లైసెన్సులు ఇచ్చే గనుల విషయంలో ఏ విధంగా చేయాలి? భూములు కలిగియున్నవారి మైకా తీస్తూఉంటే వాటి విషయం ఏ విధంగా చేయాలి? లక్షమంది జీవించే పరిశ్రమలో, లక్షల రూపాయిలు సంపాదిస్తూ కూడా, పదివేల మందిని కూడా పనికి పెట్టుకొనే పరిస్థితి ఎందుకు ఏర్పడింది? మైకాను పొడిచేయడానికి కూడా ఇక్కడ అవకాశం లేక ఇంగ్లండు, అమెరికాకు పంపి అక్కడ పొడిచేసిన తరువాత ఇక్కడకు పొడిని దిగుమతి చేసుకొని లక్షల ఆదాయాన్ని పరాయి దేశాలకు ఎందుకు ఇస్తున్నారు? ఈరోజున చిన్న వ్యాపారస్థులు వ్యాపారం చేయలేని స్థితిలో ఎందుకుపడ్డారు? ఈ విషయాలన్నీ ఆలోచించి సక్రమంగా ఆదాయాన్ని ప్రభుత్వానికి రాబట్టె ఉద్దేశంతోనే, effective గా ప్రభుత్వానికి ఆదాయం రాబట్టాలనే సెలక్టు కమిటీని వేయమని కోరుతున్నాము. కేంద్ర ప్రభుత్వంవారు ఒక గనిని తీసుకుని నడుపుతున్నారు. అక్కడ పరిస్థితులు ఎట్లా ఉన్నాయి?

శ్రీ కె. వెంకటరావు.—సంబంధంలేదు అంటే అదే చెబుతున్నారు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్.—ఇక్కడ చట్టానికి సంబంధించి మాట్లాడండి.

శ్రీ బి. శంకరయ్య.—ఈ బిల్లును అందరమూ బలపరుస్తున్నాము. కాని ఈ విషయాలన్నీ సమగ్రంగా ఆలోచించాలనే చెబుతున్నాము. పగలు అంతా మైకా తీస్తారు. తెల్లవారే సరికి మైకా ఉండదు. ఇప్పుడు నెల్లూరు జిల్లా అంటున్నారు. రేపు గుంటూరు జిల్లాకు చేర వేస్తారు. ఈ బిల్లు తరువాత కూడా మరొక చోటికి మైకాను చేర్చి సంబంధంలేదని చెప్పి రాయల్టీ కట్టకుండా తప్పించుకోడానికి అవకాశం ఉన్నదా ? మైకాకు సంబంధించిన అనేక సమస్యలు తెలిసినవారు, నెల్లూరు జిల్లానుంచి వచ్చిన అన్ని పార్టీల శాసనసభ్యులు ఇక్కడ ఉన్నారు. వీరందరిని సంప్రదించి effective గా చేయాలనే మా ఉద్దేశ్యం, వ్యతిరేకించాలనికాదు. కనీసం సెలక్టు కమిటీకి పంపడానికయినా ప్రభుత్వం అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య.—అధ్యక్షా, ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను. మన మిత్రులు మాత్రం దీనిని గురించి కొంత అపోహ ప్రకటిస్తున్నారు. ఇక్కడ ఉన్న విషయం ఆదాయాన్ని పెంచడానికి ఉన్నంతలో ఇంకా ఏద్హైనా ప్రయత్నంచేయడానికి అవకాశం ఉన్నదాలేదా అనేది. ఒక్క లైసెన్సు ఫీజు పెంచడం ద్వారానే ఆదాయం అభివృద్ధి అవుతుందా, లేక ఇతర మార్గాలేమైనా అనుసరించాలా అనే విషయం బిల్లు స్వభావాన్ని బట్టి చూస్తే ఇపుడు తీసుకువచ్చే అవకాశం కనిపించడంలేదు. ముఖ్యంగా ఈ బిల్లు లక్ష్యం smuggling నిలుపుదలచేయడం, శంకరయ్యగారు కూడా అంగీకరిస్తానే ఉన్నారు. వారు నెల్లూరునుంచి వచ్చినవారే. అక్కడ చాలా త్రవ్వకం చేస్తున్నారు. దానిపై కనీసం రాయల్టీ అయినా చెల్లించకుండా ఇతర ప్రాంతాలకు తరలించి వ్యాపారం చేసుకుంటున్నారు.

ఇలాంటి పరిస్థితులలో వారిమీద ఏద్హైనా నేరాన్ని ఆరోపించి కోర్టుకు వెళ్లి వారిపై శిక్షలు విధింపజేయడానికి గాని చేతులనుంచి జారిపోయిన రాయల్టీని రాబట్టుకోడానికికాని రాష్ట్రప్రభుత్వానికి ఎలాంటి అధికారం ఈ రోజునలేదు. ఈ చట్టాన్ని మనం వెంటనే ఆమోదించడంవల్ల దొంగతనంగా ఇతర ప్రాంతాలకు మైకాను చేరవేసి ప్రభుత్వానికి చెల్లించ వలసిన రాయల్టీని చెల్లించకుండా తప్పుకుంటున్నా వారిపై కఠిన చర్యలు తీసుకోడానికి అవకాశం కలుగుతుంది. అయితే నాకు ఒక్క విషయమై మాత్రం సందేహం ఉన్నది. అది ప్రభుత్వం పరిశీలనకు నేను చెప్పదలుచుకున్నాను. లైసెన్సు రుసుమును చాలా తక్కువగా పెట్టారు. దానిని రూ. 300లకో ఎంతకో పరిమితంచేసారు. దీనివల్ల ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం లేదు. మొత్తం జిల్లాలో నాలుగైదు వందల మందికంటె వ్యాపారస్థులుండక పోవచ్చును. మనం రాయల్టీ పెంచడానికి అవకాశంలేదు. పెట్టిన లైసెన్సు ఫీజువల్ల అదనంగా వచ్చే ఆదాయం కూడా కనిపించడంలేదు. వ్యక్తులు మాత్రమే అదనంగా లాభాలు సంపాదిస్తున్నా రనే అభిప్రాయం ఒకటి ఉన్నది. పరిస్థితులు అంతగా బాగాలేవని కూడా అనుకోవాలి. నెల్లూరు జిల్లాలో ఒక కోటి రూపాయిలు మైకా నిలువఉన్నది అంటున్నారు. ఎగుమతులు కూడా తగ్గి

పోతాయని అంటున్నారు. దీనికి ప్రధాన కారణం ఏమిటంటే—ఇది ఎంతవరకు నిజమో పరిశీలనచేసి ప్రభుత్వం చెప్పాలి—మంచిది కాని మైకాను రాళ్లకు సంబంధించిన వస్తువులను మైకాతో కలిపి ఎగుమతిచేయడానికి తయారవుతున్నారని, ఇటువంటి పరిస్థితులే గుంటూరు జిల్లాలో పొగాకు వ్యాపారానికి సంబంధించి వచ్చాయి. Ag. mark ఉన్నదానితో రంగులను చేర్చి first marking గానో రెండవ మార్కింగుగానో పంపిస్తే, ఆ పొగాకు బేళ్లు అమ్మకం కాక ఇప్పటికి కూడా ఇంగ్లండులోను ఇతర చోట్ల నిలబడి పోయినాయి. వాటి నుంచి రైతులకు కాని వ్యాపారస్థులకు కాని ఒక కానీ అయినా వచ్చే అవకాశం లేకుండా పోయింది. వ్యాపారస్థులు మాత్రమే కాకుండా రైతులుకూడా నష్టపడే పరిస్థితులు అక్కడ ఏర్పడినాయి. అటువంటి పరిస్థితులే విపరీతమైన లాభాల కోసము కొబోలు, మైకా వ్యాపారస్థులు కల్పిస్తున్నట్లున్నది. అందువల్ల quality control అనండి, quality marking అనండి, అటువంటి దానిని ఒకటి ఏర్పాటుచేసే అవకాశం తప్పనిసరిగా పరిశీలన చేయాలి. ఎగుమతి చేసే మైకాపై quality control అధికారం తీసుకొని quality marking చేయడంవల్ల ఎంతవరకు వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందన్న విషయం ఆలోచించాలి. జాతీయం చేయడం దీనికి సంబంధించిన సమస్య కాకపోవచ్చును. కర్నూలులో ఉండగా ప్రభుత్వంలో ఒక పుకారు వచ్చింది. ఒక గనిని ఒక వ్యక్తికి లైసెన్సు ఇవ్వాలన్నప్పుడు ఒక వ్యక్తికి ఆ విధంగా ఇవ్వడం అవసరమా కాదా అనేది శాసనసభలో చర్చకు వచ్చినది. సాధ్యమైతే జాతీయం చేయడం మంచిదనేఅభిప్రాయం ప్రకటించబడినది. జాతీయం అనేటప్పటికి నష్ట పరిహారం అనే సమస్య వస్తుంది. నష్టపరిహారం చెల్లించగలమా అనేది ప్రభుత్వం పరిశీలించుకోవాలి. నష్టపరిహారం చెల్లించకుండా వ్యాపారం యావత్తు ప్రభుత్వమే గుత్తకు తీసుకుని మరొక మార్గాన్ని అనుసరించడానికి అవకాశం ఉన్నదేమో ప్రభుత్వం పరిశీలన చేయాలి.

ఈ విధంగా చేసినట్లయితే అక్కడ త్రవ్వకునే వారికిగాని లేక వ్యాపారస్తులకుగాని ఆశ్లే నష్టం లేక ప్రభుత్వంకూడా వీలయినంత హెచ్చు రాబడి సంపాదించడానికి అవకాశం వుంటుందనుకుంటున్నాను. కార్మికుల కష్ట నిష్ఠూరాల గురించి మన మిత్రులు చాలమంది చెప్పారు. వాటి ఈ బిల్లుకు సంబంధంవున్నట్లు నాకు తోచడం లేదు. కార్మికుల అవసరాల నిమిత్తం కావలసినన్ని చట్టాలున్నాయి. ఆ చట్టాలను సరిగా అమలు జరిపినప్పుడు మనం ప్రభుత్వంమీద గాని యజమానుల మీదగాని ఒత్తిడి తీసుకురావడం సరైన మార్గంకాదు. ఈ బిల్లులో దాని ప్రసక్తి తెచ్చి పెద్దగా మాట్లాడడం మంచిది కాదని నేను అనుకుంటున్నాను. కాబట్టి యీ బిల్లును ప్రత్యేకంగా సెలెక్టు కమిటీ (Select Committee) కి పంపేదానికంటే ప్రతి క్లాజువారీ చర్చవస్తుంది కాబట్టి మనం కొంచెం ఓపికతో కూర్చొగలిగితే అప్పుడు అవసరమైన మార్పులు చేసుకుని త్వరగా బిల్లును pass చేసుకోవడం మంచిదనే అభిప్రాయంతోటి నేను శలవు తీసుకుంటున్నాను.

*శ్రీ వి. బి. రాజు : అధ్యక్షా, ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపించాలా, పంపించకూడదా అనే దాంట్లో ప్రభుత్వం యొక్క policy గాని కాంగ్రెసు పక్షపు విధానం మీద గాని ఆధారపడి చేయడంకానేకాదు. నిజముగా అవసరమా అనవసరమా అనే మాట వున్నది. ఇక్కడ అందజేయబడిన అయిదు సవరణలలో యీ విషయం కనిపిస్తున్నది. ఉన్నవి చాలా తక్కువ సవరణలే.

[Mr. Speaker in the Chair]

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు :—బిల్లు పంపించారు గాని యివ్వాళ move చేస్తారని notice కూడా యివ్వలేదు. అందువల్ల సవరణలు రాలేదు. లేకపోతే కావలసినన్ని సవరణలున్నాయి.

శ్రీ వి. బి. రాజు :—ఎక్కువ సవరణలకు అవకాశం లేదని మనవి చేస్తున్నాను. ఎందు కంటే అచ్చుపొరపాట్లుగాని, సాంకేతిక పొరపాట్లుగాని వున్నట్లయితే ప్రభుత్వపక్షం కళ్లు మూసు కొని కూర్చోలేదు. పార్టీ పద్ధతి మీద యీ బిల్లు పరిగణింపబడదు. దీనిలో ప్రభుత్వ విధానం గాని రాజకీయ విధానంగాని యిమిడిలేదు. ముఖ్యంగా వున్న ఆశయాలేవో చెప్పబడ్డాయి. రెండు విషయాలున్నాయి, మొదటిది లెక్క చూపించకుండా యీ మైకాను అక్కడనుంచి దొంగ తోవను తరలించడం ఆపడం, రెండోది ప్రభుత్వానికి రాయల్టీ ద్వారా వచ్చే రాబడిని సక్రమంగా రాబట్టడానికి సదుపాయాలు చేసుకోడం. దీంట్లో అంతకన్నా మించిలేదు. ఈ బిల్లు లో మూడు భాగాలున్నాయి. ఒకటి నిర్వచనాలు, రెండోది లైసెన్సులుగాని పర్మిట్లుగాని యివ్వడం, మూడోది జరిమానా నిబంధనలు. ఇవి మూడే. అంతకన్నా విశేషాలేమీ లేవు. కాబట్టి చర్చించడానికి యింకా కొన్ని రోజులు ఎక్కువ తీసుకోవచ్చు. స్పీకరుగారు అనుమతిస్తే సవరణ లకు రేపు కూడా గడువు యివ్వవచ్చు. ఈ బిల్లును హడావుడిగా బైటికి దాటించే ఉద్దేశ్యం మాకు లేదు. కనుక ప్రతి బిల్లును సెలెక్టు కమిటీకి పంపించినట్లయితే యీ శాసనసభకు పనే వుండదు.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు :—ఇది 32 క్లాజులుగల పెద్ద బిల్లు. సవరణలు చేయా డానికి వీలున్నది. అందరికీ ఏకగ్రీవాంగీకారంగా ఆమోదించడానికి అవకాశా లున్నాయి. అందు వల్ల అడుగుతున్నాను. ఇకముందు రెండు బిల్లులు రాబోతున్నాయి. వాటిని తేలికగా ఆమో దించవచ్చు.

శ్రీ వి. బి. రాజు :—దీనిని ప్రత్యేకంగా కమిటీకి పంపించకూడదనే గట్టి పట్టుదలలేదు. మనం శాసనసభలో కొన్ని సాంప్రదాయాలు ఏర్పాటు చేయవలసి ఉంటుంది. 33 క్లాజులుండ వచ్చును. ఎన్నో క్లాజులుండవచ్చును. ప్రతి క్లాజునూ చూడవలసిన అవసరంలేదు. ప్రతి దాంట్లో కామా ఉన్నదా, ఫుల్‌స్టాప్ ఉన్నదా అని తీవ్రంగా పరిశీలించవలసిన అవసరంలేదు. మనకు అనుభవం వచ్చింది. ప్రజల దృష్టిలో ఆదాయ దృష్టిలో మంచో చెడో రెండు మూడు క్లాజులుంటాయి. వానిమీద దీర్ఘచర్చ చేయవచ్చు. ప్రతి క్లాజుమీద చర్చకాదు. అందు చేత ప్రభుత్వపక్షాన నేను చెప్పదలచినదేమిటంటే కావాలంటే సవరణలకు సమయము ఇవ్వవచ్చు. దానికి అభ్యంతరంలేదు. ఇంకోరోజు దీనిని దాటివేయవచ్చు. కాని నాదృష్టిలో ఇది చిన్న బిల్లు. ప్రగడ కోటయ్యగారు శలవిచ్చినట్లు ఇది కార్మికులకు సంబంధించినదికాదు. వ్యాపార మునకు సంబంధించినదికాదు. నిజముగా వ్యాపారం గురించి చర్చించడం మొదలు పెట్టినట్లయితే, State trading మంచిదాకాదా అని చర్చించుకోవాలి. జాతీయము చేయడం అనేమాట ఇదివరకు తీవ్రంగా వింటూ ఉండేవాళ్లం. ఈమధ్య వినడంలేదు. మళ్లా ఇప్పుడు మొదలైనది. జాతీయము చేయడం అనేది ఎంతవరకూ తీసుకుపోవాలి? దేనిని జాతీయం చేయాలి? వ్యవసాయం కూడా జాతీయం చేయాలని మొదలు పెట్టవచ్చును. మాదగ్గ

చెబుతూండేవారు ; వ్యవసాయాన్ని కూడా—భూమిని—జాతీయం చేయాలనేవారు మరొకవైపు దున్నేవాడికే భూమి ఉండాలంటున్నారు. పరస్పర విరుద్ధమైన ఈ నినాదాలు ప్రజలకు మార్గాన్ని చూపించవు. మనకున్న mica mining పరిస్థితులలో వాటిని ప్రభుత్వం నడిపి సాధించగలదా అని ఆలోచించాలి. మీకు ఈ సందర్భంలో ఎక్కువ చెప్పవలసిన అవసరం కూడాలేదు. పెద్దపెద్ద పరిశ్రమలలో సాంకేతిక పద్ధతుల మీద జరిగే పరిశ్రమలలో ప్రభుత్వం చేయిపెట్టినచోట లాభాన్ని గడించ లేకపోతున్నాము. ఇబ్బందులకు గురవుతున్నాము. ఈ సాకుచెప్పి public sector ను, అరికట్టడంకాదు. కాని mica mining జాతీయం చేయగలుగుదుమా లేదా అనే విషయం గురించి సెలెక్టు కమిటీలో నిర్ణయం తీసుకుంటా మనే నమ్మకంలేదు. కనుక ఆ విషయంవేరు. ఈ సందర్భంలో ఆర్థిక మంత్రిగారు శలవిచ్చి నట్లు ఇనుముగాని, మాంగనీసుగాని, జిప్సముగాని, మైకాగాని, ఏ ఖనిజమైనా కూడా ఈ రోజు ప్రభుత్వ బొక్కసము నింపడానికి ఆ వ్యాపారం చేతులలోనికి తీసుకున్నట్లయితే లాభం ఉంటుందా అనే విషయం ప్రభుత్వం విచారిస్తుందని చెప్పారు. మనం ఇవ్వాళ కూలివాళ్లను పెట్టి త్రవ్వించే పద్ధతిని పోయేముందు అసలా వ్యాపారమును అర్థం చేసుకుని ఆవ్యాపారము ద్వారా ప్రభుత్వానికేమైనా డబ్బువస్తుందేమో ఆలోచించాలి. ముందుముందు రాబోయే Socialistic planning లో అవసరమైన రాబడిఅంతా ఖనిజముల ద్వారానే రావాలి గాని వ్యవసాయముమీదగాని త్రాగుడు మీద గాని ఆధారపడి ప్రభుత్వము నడవదు ఇక ముందు ఇది దీర్ఘంగా పరిశీలించవలసి ఉంటుంది. ఇవన్నీ తెలుసుకొన కుండానే వెంటనే నెల్లూరులో 400 ఎకరాల మీదున్న mining పద్ధతిని జాతీయం చేయడం Officers ను నియమించడం, వాళ్లచే త్రవ్వించడం ఇదంతా కానిపని. మనదగ్గర ఈ రోజున Industrial managing organisation లేదు. ఈ ఉత్పత్తికి అటువంటి organisation అత్యవసరము. ఇక్కడ శాసనసభలో చాలమంది ప్రభుత్వం నిర్వహించే agricultural farms ను విమర్శిస్తారు. అక్కడ మణుగువడ్లు పండించడానికి కెంత ఖర్చవుతుందో వ్యవసాయ కూలీలు చేసుకున్న దానితో పోల్చిచూచి ఇది uneconomical, దుబారా అని శలవిస్తూంటారు. శ్రీ బసవ మానయ్యగారు చెప్పారు, licencing పెట్టడంవల్ల black marketing ఎక్కువ అవుతుందని. ఎట్లా అవుతుంది ? ప్రభుత్వం తీసుకుంటేనే అవుతుందా ? అన్నీ ప్రభుత్వమే తీసుకోవాలా ?మన యింట్లో, రొట్టెచేయడం కూడా ప్రభుత్వం తీసుకోవాలా ? మన ఇంట్లో జరిగే దొంగతనం అప్పుడే ఆగిపోతుందా ? అట్లాగాదు. అంతదూరం పోవలసిన అవసరంలేదు. Licensing చేయగానే ప్రతివాడూ నూటికి నూరుపాళ్లు నీతిలో ప్రవర్తిస్తాడనినేను అనుకోవడంలేదు. మీరూ అనుకోవడంలేదు. Licensing దేనికి ? మైకా త్రవ్వడానికి ? ఒక motor మీద తీసుకొని బండిమీద తీసుకుని ఇక్కడనుంచి అక్కడకు transport చేస్తుంటే permit కావాలి. ఇన్నివిధాల control ఉండినట్లయితే చాల మట్టుకు ఈ దొంగవ్యాపారం అరికట్టబడుతుంది అని ప్రభుత్వం ఉద్దేశ్యము. తరువాత mining rules కి దీనికి సంబంధం చెబుతున్నారు. అసలు mining rules కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినవి. ఏదయినా భూమిలోనుంచి ఖనిజం తీయడం గురించి mining lease కొరకు దరఖాస్తు పెట్టుకుంటే ఆ mining rules ప్రకారం lease కు ఇవ్వాలి. కొన్నింటి విషయంలో భారత ప్రభుత్వపు టనుమతిని

పొందాలి. Scheduled minerals త్రవ్వకానికి ఈ ప్రభుత్వం ఇవ్వడానికి వీలులేదు. కేంద్ర ప్రభుత్వం అనుమతిని పొందాలి. మేము చేయగలిగింది ఏమంటే మైకాను lease కు ఇచ్చినట్లయితే ఈవిధంగా దానిమీద royalty వేయవచ్చు. అంతకు మించి వేయడానికి వీలులేదని నిర్ణయించడమే. ఇందాక Rules చదివి వినిపించాను కూడా. మణుగు మీద crude mica కు 1-0-0 వేయవచ్చును. మూడు రూపాయలు తయారైన మైకాకు పన్నువేయ వచ్చును. అదేవిధంగా భూమి మీద minimum రెండు రూపాయలు, maximum 8 రూపాయలు dead rent. ఈ విధంగా షెడ్యూలు (1) లో 23, 41, 46, 47 mining rules క్రింద కేంద్ర ప్రభుత్వం నిర్ణయించేశారు. దానిని మనం దాటిపోలేము. మన చేతులను వారు కట్టివేశారు అందుచేత ఆ rules క్రింద ఈ leases ఇవ్వవలసి ఉంటుంది. Lease విషయంలో గాని లేక royalty విషయంలోగాని, dead rent విషయంలోగాని మాట్లాడే అధికారం మనకులేదు. లెక్కలు సరిగాపెట్టి మన royalty సరిగా ఇస్తున్నారో లేదో చూడడం మన వంతుపని. Royalty కేంద్ర ప్రభుత్వానికి పోతుందన్నారు. కాని royalty మనకూ వస్తుంది. 80 వేల దగ్గరనుంచి లక్ష రూపాయల వరకూ మారుతూ ఉంటుంది. అందుచేత భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన Mining Concessions Rules ప్రకారం మనకు రావలసిన డబ్బు సరిగా లెక్క-ప్రకారం వసూలు చేయడానికే ఈ బిల్లు తేబడింది. అంతకంటె మించిలేదు. అట్లా నడువకపోతే కోర్టు కెక్కించడానికిగాని, శిక్షించడానికిగాని మనకు అధికారంలేదు. Mica తీసుకుపోయి factory కి ఎత్తుకుపోయిన వారిమీద court కు వెళ్ళే అధికారం మనకినాడు లేదు. అందుకని ప్రభుత్వం ఆ అధికారాన్ని తీసుకుంటున్నది. ఆ రకంగా ప్రభుత్వానికి రావలసిన డబ్బు ఎగవేసే వారిని శిక్షించుటకు ప్రభుత్వంకొన్ని అధికారాలు తీసుకుంటుంది. ఇది కార్మికులకు సంబంధించిన బిల్లుకాదు. Mining labour కు వేరే శాసనాలున్నాయి. Coal mines labour కొఱకు వేరే శాసనా లున్నవి.

కార్మికుల అభివృద్ధి కొరకు, వారి సంస్కృతి కొరకు వారి అవసరములు తీర్చటానికి, ప్రత్యేకముగా ఏర్పరచిన ఫండునుంచి ఖర్చు చేయబడుతోంది. Welfare activity వున్నది. దానికి వేరే శాసనాలు వున్నాయి. State Trading Corporation గా వ్యాపార సంబంధముగా ఆ శాసనాలు ఏమి చేయాలో, ఎట్లా చేయాలో మన ఆర్థిక మంత్రి చెప్పారు. వ్యాపార సంబంధ విషయములు వేరే శాసనముల ద్వారా చర్చించ బడతాయి. దొంగ వ్యాపారము చేసే వారిని అరికట్టడానికి penal provsions ఏర్పాటు చేసి ప్రభుత్వము అధికారము తీసుకుంటుంది. దానిలో విశేషము లేదు. దీనికి గోపాల కృష్ణయ్యగారు కొన్ని సవరణలు తీసుకు వచ్చారు. ఈ Bill ను improve చేయటానికి, ఈ Bill ను బాగు చేయటానికి మంచి సవరణ వుంది. ప్రభుత్వ పార్టీ అనే దృష్టి లేకుండా ప్రభుత్వము ఆ సవరణను స్వీకరించటానికి తయారుగా వున్నది. Select Committee లో కొత్తగా బైటకు వచ్చే విషయాలు ఏమీ లేవు. Select Committee లో ఏ కార్యక్రమములు జరుగుతాయో అవి ఇక్కడ జరగటానికి వీలువుంది. Experts ను తీసుకు వచ్చి లేదా వేరే Acts

ను study చేసి చేయవలసినది ఏమీ లేదు. Bihar Act ను తు. చ. తప్పకుండా కాపీచేశామనే మాటకాదు. బీహారు చట్టము గాని, బొంబాయి చట్టము కాని పేటిలో నైనా చాలావరకు provisions common గా వుంటాయి. అందువల్ల వాటిని తీసికోవటం వల్ల వారి మీద ఆధారపడి గుడ్డిగా పోతున్నామని కాదు. వ్యాపార విషయములో కార్మికుల విషయములో అవసరమున్న సవరణలు చేసి కాని, అవసరము లేని వాటిని వదలి, ఈ బిల్లును శాసనము చేయవలసిన అవసరము వున్నది. ఒక్క నెల్లూరు జిల్లా కాకుండా యింకా కొన్ని ప్రాంతాలు వున్నాయి. మొట్ట మొదట ఈ బిల్లు ఆంధ్రరాష్ట్రములో ఆలోచించబడింది. ఇక్కడి ప్రాంతాలలో ఆలోచించ బడలేదు. ఇప్పుడు ఖమ్మంమెట్టు, విశాఖ పట్టణాలలో కూడా ఈ బిల్లు ప్రవేశ పెట్టటం అవసరమా? అని ఆలోచించబడుతున్నది. ఆ విషయముకూడా క్లాజు వచ్చినపుడు ప్రభుత్వ పక్షమున సవరణలు వుంటే అవి ప్రవేశ పెట్ట బడుతాయి. వాటికినోటీసు ఇవ్వబోతున్నాను ఒక పార్టీ పద్ధతి మీద కాకుండా వేరే వైషమ్యాలు లేకుండా, అందరు ఆలోచించి, శాసనసభలో సమగ్రముగా చర్చించుకొని, దీనిని Select Committee కి పంపనవసరము లేదని నమ్ముతారని విశ్వసిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ సవరణలు రేపైనా తీసికొంటామని తెలియచేశారు. దానిని పురస్కరించుకొని సవరణలు move చేసే అవకాశము మాకు కల్పించాలని కోరుతున్నాను. క్లాజులను తీసుకొనే అవకాశం వుండదని మీకు తెలియ జేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—సెలక్టు కమిటీకి పంపాలనే సవరణను ప్రతిపాదించిన గోపాల కృష్ణయ్యగారు బలపరచిన రత్నసభాపతిగారు ఏమి చెబుతారు?

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—అధ్యక్షా, నేను సమాధానము చెబితే ప్రయోజనము లేదు. కనుక withdraw చేసే అవసరము లేదేమోనని అనుకుంటున్నాను.

Mr. Speaker : The question is :

"That the Bill be referred to a Select Committee."

The motion was negatived.

మిస్టర్ స్పీకర్ :—కనుక amendment వీగి పోయింది.

Now I will put the main motion to the vote of the House.

The question is :

"That the Andhra Pradesh Mica Bill, 1957, be taken into consideration at once."

The motion was adopted.

మిస్టర్ స్పీకర్ :—ఇక ఈ బిల్లుకు ఎన్ని సవరణ లిచ్చిన ఫరవాలేదు. రేపు ఈబిల్లును తీసుకొనటము లేదు.

Sri V. B. Raju : What is the limit for sending the amendments ? Upto what date and what hour the office will accept the amendments ?

మిస్టర్ స్పీకర్ :—15 వ తారీఖు సాయంత్రము 5 గం. వరకు తీసికొంటాము. ప్రతిపక్ష సభ్యులు, గవర్నమెంటు తరఫున ఎవరైనా గాని సవరణలు ఇవ్వవచ్చు. ఈ బిల్లు 16, 17 తేదీలలో తిరిగి చర్చకు వస్తుంది.

ఒక గౌరవ సభ్యుడు :—ఈ session ఎంతవరకు జరుగుతుంది ?

మిస్టర్ స్పీకర్,:—ఇంకా చెప్పలేమండీ.

శ్రీ కె వెంకటరావు :—20 వ తేదీ వరకు వుంటుంది. ఆ తరువాత ఆలోచిస్తాము.

శ్రీ ఎస్. లక్ష్మణదాస్ (పాతపట్నం—జనరల్) :—టైమింగ్సు విషయంలో సాయంత్రం 3 నుండి రాత్రి 7 గం. వరకు కూర్చోటము సభ్యులకు కష్టముగా వుంటున్నది. ఉదయము 8⅓ నుండి 1 గంటవరకు పెడితే బాగుంటుందని చాలామంది సభ్యుల ఉద్దేశ్యము, దానిప్రకార మేమైనా చేస్తారా ?

మిస్టర్ స్పీకరు :— Business Advisory Committee లో ఈ విషయము ఆలోచించాము. కాని ఒక ఆక్షేపణ వచ్చింది 1 గంటకు వెళ్ళేటప్పటికి వంటకాలు చల్లారి పోతాయేమో. కంట్రాక్టరు అందరికి పెట్టిమనవాళ్ళకు పెడుతున్నాడు. శాసనసభ్యులకు వేరే పెట్టటానికి ఏర్పాటు చేసుకొని, భోజనానికి ఏమీ ఫరవాలేదు. బాగానే వుంటుందని మీరంతా చెబితే నాకేమీ అభ్యంతరము లేదు. శాసనసభా నాయకునకు కూడా అభ్యంతరము లేదు. మీరంతా ఆలోచించుకోండి. ఆ విషయము రేపు మాట్లాడుకొందాము. రేపు తిరిగి సభ రెండున్నర గంటలకు సమావేశము అవుతుంది.

The House then adjourned till Half Past Two of the Clock on Saturday, the 13*th April,* 1957.